# కరీంనగర్ వార్త

బుధవారం 7, డిసెంబర్ 2022 | 16 పేజీలు




# దయాలసిస్..



2 లో..

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా మూత్రపిండాల వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు ఆర్థికంగా చేయూతనిస్తోంది. సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో సిరిసిల్ల ప్రాంతీయ వైద్యశాలలో 2017 సెప్టెంబర్‌లో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. మూత్రపిండాల రోగులు అధికం కావడంతో కేటిఆర్ మరొకసారి వారిపట్ల దయా హృదయం చాటుకున్నారు.

**లక్షల విలువైన డయాలసిస్ వైద్యం ఉచితంగా అందిస్తున్న సర్కార్**

# సిఎం కేసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**8న కరీంనగర్‌లో పర్యటించనున్న ముఖ్యమంత్రి**

**మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2వ




# కంటి వెలుగు విజయవంతం చేయాలి






**- ప్రజలందరికీ కంటి పరీక్షలు అవసరం**

**- ఉన్నవారికి ఉచితంగా అద్దాల పంపిణీ**

**- పంచాయతీ,మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకోవాలి**

**- స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలి**

**- కంటి వెలుగు కార్యక్రమ అమలుపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల**

**- కలెక్టర్‌లు,అదనపు కలెక్టర్‌లతో జిల్లా వైద్యాధికారులతో సమీక్ష**

**- జగిత్యాల కలెక్టరేట్ నుండి పాల్గొన్న ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ జనవరి 18 నుండి ప్రారంభిస్తున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహాస్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరు ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల్లోని అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదని చెప్పారు. సీరియస్‌గా తీసుకొని పని చేయాలన్నారు. జిల్లాలో ప్రభావవంతంగా నిర్వహించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరిగిందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్ లలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచిందన్నారు. మొదటి సారి 827 బృందాలు పనిచేస్తే ఇప్పుడు 1500 ఏర్పాటు చేసిందాన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఇందులో 30 లక్షల రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఉంటాయని, కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే అవసరమైన అద్దాలు ఆయా జిల్లాలోకి పంపిణీ చేయడం పూర్తి చేయాలన్నారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లో ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. రోజు వారి వైద్యసేవలకు పంపిణీ ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్లాన్ చేసుకోవాలనిక, అదనపు బృందాలు సిద్దంగా ఉండాలన్నారు. జిల్లాలో 5 శాతం బఫర్ టీమ్ (అడ్వాన్స్ టీమ్)లు పెట్టుకోవాలన్నారు. బృందాలకు అవసరం అయ్యే ఏర్పాట్లు చేయాలనీ, మహిళా ఉద్యోగాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు చేసుకోవడం మిస్ అయిన వారీ కోసం కూడా మళ్లీ ఏర్పాట్లు చేయాలన్నారు. స్టేట్ లెవెల్ 10 క్వాలిటీ కంట్రోల్ టీం, జిల్లాలో ఒక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరు ప్రభావవంతంగా కార్యక్రమం జరుగుతుందా లేదా అని పరిశీలన చేస్తారన్నారు. 960 వైద్యులను వారం రోజుల్లోగా కొత్తగా నియమాకాలు చేస్తున్నామన్నారు. ఎలాంటి వైద్యసిబ్బంది కొరత లేదన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలా పూర్తి స్థాయి సహకారం ఉంటుంది. కానీ ఎఫెక్టివ్‌గా జరిగేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. ప్రాథమిక వైద్యాన్ని మరింత పటిష్టం చేసేందుకుగాను, పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి చేస్తున్న సబ్ సెంటర్లు, పీహెచ్‌సీల కొత్త నిర్మాణాలు, మరమ్మత్తుల పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జగిత్యాల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేత, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ పాల్గొనగా, హైదరాబాద్ నుండి హాజరైన వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ జగిత్యాల్‌లో 7వ తేదిన బహిరంగా సభలో పాల్గొని, కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌లో రాత్రి బస చేస్తారని వెల్లడించారు. ఈ నెల 8వ తేదిన మాజి మేయర్ రవీందర్‌సింగ్ కూతురు వివాహానికి హాజరువుతారని తెలిపారు. అనంతరం మార్గమధ్యలో 12 కోట్లతో నిర్మిస్తున్న రోడ్లు భవనాల శాఖ అతిథి గృహన్ని సందర్శించి, ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సీఎం పర్యటన సందర్భంగా నగరంలో ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు అప్పగించిన భాద్యతలను నిర్వహించాలని అన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను, జిల్లా పోలీసు అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, సిపి సత్యనారాయణ, అధనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్యాం ప్రసాద్‌లాల్, నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ "దయా"లీసిస్..

మొదటి పేజీ తరువాయి...



2020 డిసెంబర్‌లో మరో ఐదు బెడ్లు పెంచారు. దీంతో వారికి చికిత్స కోసం ఎదురుచూడాల్సిన బాధ తప్పి వరంగా మారింది. సిరిసిల్ల జిల్లా వైద్యశాలలో 10 బెడ్లతో 10 డయాలసిస్ మిషన్లతో నిరంతరం రోగులకు సేవలను అందిస్తున్నారు. ఈ వ్యాధి బారినపడ్డ వారికి ఒక్కసారి రక్తం శుద్ధి చేసుకోవాలంటే ప్రైవేటు హాస్పిటల్‌లో వెయ్యి రూపాయల నుండి 1500 రూపాయల వరకు ఖర్చు వస్తుంది. కేటిఆర్ దయాతో మాకు లక్షల రూపాయల విలువైన వైద్యం ఉచితంగా అందుతుందని మాకు మరోజన్మ ప్రసాదించారని జోగయ్యాగారి వెంకట్రాజము(56) గంభీరావుపేట నివాసి అనా ్నడు. ఒకటిన్నర సంవత్సరం నుంచి ఇక్కడ రక్తశుద్ధి చేసుకుంటున్నానని తెలిపాడు. రక్తం శుద్ధిచేసే సెంటర్లలో మంచి సిబ్బంది ఉన్నారని మంచిగా చూసుకుంటున్నారని రోగులు తెలిపారు. ఈ వ్యాధితో బాధపడే వారు వారంలో రెండు నుండి మూడు పర్యాయాలు రక్త శుద్ధి చేసుకోవాల్సి వస్తుంది. దీంతో రోగులకు ఆర్థికంగా విపరీతంగా భారం పడేది. మొదటిసారిగా అక్టోబర్ నుంచి రూ.2016 ఫించన్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. పేద కుటుంబాలకు కొంత ఆర్థికంగా ఊరట కలిగింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 80 మంది వరకు లబ్ధి పొందుతున్నారు. ఈ ఫించన్‌తో నెలలో 8 రోజులు మందులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెలకు సరిపడా మందులు కూడా ప్రభుత్వమే అందించాలని డయాలసిస్ రోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వారానికి మూడుసార్లు చొప్పున 100 మంది పేషెంట్లు రక్తం శుద్ధి చేసుకుంటున్నారు. నెలకు 1100 కేసులకు చికిత్స చేస్తామని సిబ్బంది తెలిపారు. రక్తం శుద్ధి చేసిన ప్రతిసారి పేషెంట్ల బరువు చూస్తారు. వారికి నాలుగు రక్తం పెరిగే ఇంజక్షన్లు, రెండు ఐరన్ ఇంజక్షన్లు ఉచితంగా ఇస్తామని తెలిపారు. డయాలసిస్ రోగుల్లో 15 నుండి 20 మంది వరకు మహిళలే ఉంటారు. ఇందులో 21 సంవత్సరాల వయస్సు ఉన్న యువతులు కూడా ఉన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కాకుండా కామారెడ్డి జిల్లా, సిద్దిపేట జిల్లా నుండి కూడా ఇక్కడకి వచ్చి రోగులు రక్తం శుద్ధి చేయించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న డయాలసిస్ రోగులు దవాఖానాలకు వెళ్లేందుకు దూరం భారంతో అవస్థలు పడుతున్నారు. రక్తం శుద్ధికి ఆసుపత్రుల్లో సుమారు నాలుగు గంటల పాటు సమయం వెచ్చిస్తున్నారు. వారంలో రెండుసార్లు ప్రయాణంతో దూరభారంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డయాలసిస్ రక్తం శుద్ధి చేసుకోవడంతో ప్రతినెలా 25 వేల రూపాయల ఖర్చు అవుతుండేది. ఆస్తులు అమ్ముకొని వైద్య సేవలు పొందిన వారు ఉన్నారు. ప్రభుత్వం ఆసరాతో కొంత మేలు కలుగుతుంది. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో ఆర్థికభారం కూడా తగ్గిందని తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వం అండ...:** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న డయాలసిస్ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆసరాతో రోగులకు కొంత మేలు కలగనుంది. రోగుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ఫించన్ రాని రోగులు మీ సమీపంలోని మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ మురళీధర్‌రావు తెలిపారు.



# ప్రణాళికబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ నుంచి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, వైద్య శాఖ కమీషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, హైదరాబాద్ నుంచి వైద్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ, ముర్తుజా రిజ్వితో కలిసి కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. 2013 జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామం, వార్డుల వారీగా కంటి పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కంటి వెలుగు కోసం రూ.200 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వంద పని దినాలలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారి ద్వారా పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మంత్రుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మున్సిపల్ కమీషనర్ లు, తదితరులున్నారు.



## శాతవాహన యూనివర్సిటీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



దేశంలో ఒక వర్గానికి,ప్రదేశానికి మాత్రమే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పరిమితమైన వారు కారని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సంకసాల మల్లేష్ అన్నారు.మంగళవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఆర్ట్స్ సోషల్ సైన్సెస్ కళాశాల సెమినార్ హాల్‌లో,ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ విసి మల్లేష్ మాట్లాడుతూ అంబేద్కర్ నిర్దేశించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ సమాజం కోసం అంబేద్కర్ చాలా శ్రమించారని, విద్యార్థులు వారి మార్గదర్శకాలను పాటించాలని అన్నారు.అంబేద్కర్ జీవిత చరిత్ర నుంచి విద్యార్థులు చాలా నేర్చుకోవాలని తెలిపారు.అంబేద్కర్ అనుభవించిన కష్టాలను,సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ నాజీముద్దీన్ మునవర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి,ప్రొఫెసర్ పురుషోత్తం, డాక్టర్ కే పద్మావతి,అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూకబ్జా దందాలు

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని దేశరాజుపల్లి సర్పంచ్ భూకబ్జా దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా దేశరాజుపల్లి గ్రామానికి చెందిన ఒగ్గరి లింగయ్య అనే రైతు తన భూమిని సర్పంచ్ కోల రమేష్ కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గోపాల్‌రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదిత రైతు ఒగ్గరి లింగయ్య తోపాటు కొడుకు తిరుపతి మాట్లాడుతూ 1987 లో గ్రామానికి చెందిన పలువురి వద్ద 5.17 ఎకరాల వ్యవసాయ భూమిని తాను కొనుగోలు చేశానని తన భూమిప క్కనే ఉన్న సర్పంచ్ కోల రమేష్ తన భూమిలో నుండి 30 గుంటలను ఏడేళ్లక్రితం కబ్జా చేసి నేటి వరకు భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని అరోపించారు. తన భూమిని సర్పంచ్ కొల రమేష్ కబ్జా చేసాడని తహసీల్దార్‌తోపాటు ఆర్డీఒకు ప్రజావాణిలో చాలా సార్లు ఫిర్యాదు చేసినట్లు బాదిత రైతు పేర్కొన్నారు. ఐనప్పటికి తన భూమి తనకు ఇప్పించాలని రెవెన్యూ అధికారులను కోరుతూ సర్వే కోసం చాలన్ కూడా మీసేవా కేంద్రంలో కట్టానని దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వేయర్‌ను పంపించిసర్వే చేసి సంబందిత నివేదక పత్రాలను అందించాలని ప్రయత్నించగా సర్పంచ్ ఆ పత్రాలను లాక్కొని తీసుకెళ్లినట్లు బాదితులు ఆరోపించారు. 30 గుంటల తన భూమిని తనకు ఇవ్వాలని గత కొన్ని రోజుల క్రితం సర్పంచ్ ఇంటికి వెళ్లికాళ్లపై పడి దండం పెట్టిన కనికరించకుండా కాళ్లతో తన్ని ఇంకోసారి తన ఇంటికి వస్తే చంపేస్తానని బెదిరించినట్లు బాదితుడు లింగయ్య పుట్టెడు దు:ఖం తో విలేకరులకు భూమి పత్రాలను చూపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని భూ కబ్జా దందాలకు పాల్పడుతున్న సర్పంచ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ముత్తారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### - పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.

డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ముత్తారం మండల కేంద్రంలో ఇప్పటి వరకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడం సిగ్గు చేటని అన్నారు. పార్టీలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. లేని యెడల ముత్తారం మండల దళితులందరితో కలిసి ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు రత్నం స్వామి, మోతే రాజేష్, నాగరాజు, సందీప్, అజయ్, నర్సయ్య తదితరులున్నారు.

## సింగరేణి స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సంస్థ స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. క్రీడల నిర్వహణ వెసులుబాటు కోసం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం యైటింక్లయిన్‌కాలనీలో నిర్వహించిన మ్యాచ్‌కు ఆర్జీ 2 ఏరియా జీఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆర్జీ 1, 2 జట్టు, ఇల్లందు, మణుగూర్ జట్టు మధ్య ఈ పోటీలు జరిగాయి. ఈ మ్యాచ్‌లో ఆర్జీ 1, 2 జట్టుపై ఇల్లందు, మణుగూర్ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, స్పోర్ట్స్ ఆనరబుల్ సెక్రటరీ వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బెక్కం రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మారంపల్లి నారాయణ ఎన్నికయ్యారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా మారంపల్లి నారాయణను ఎన్నుకున్నారు. కాగా నారాయణ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల మల్యాల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులతో పాటు జిల్లా సంయుక్త కార్యదర్శి గుడిసె రవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సొంత గూటికి చేరిన కన్నాపూర్ గ్రామ ఉప సర్పంచ్ అడితం కుమార్

శంకరపట్నం, ప్రభాత వార్త:



సొంత గూటికి చేరిన కన్నాపూర్ గ్రామ ఉప సర్పంచ్ అడితం కుమార్. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట మహిపాల్ మాట్లాడుతూ... కన్నాపూర్ గ్రామ ఉప సర్పంచ్ అడితం కుమార్ మంగళవారం కన్నాపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరణ సభలో ఆ గ్రామ ఉప సర్పంచ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బాలకిషన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస రెడ్డి, ఎంపిపి సరోజన, వైస్ ఎంపిపి రమేష్, సర్పంచ్ కాటం వెంకట రమణారెడ్డి, ఎంపిటిసి మోతే భాగ్యలక్ష్మి, ఎల్లారెడ్డి, దళిత దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందరి వాడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందరి వాడని బిజెపి సీనియర్ నాయకుడు మామిడి రాజేష్ అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మహావాది రామన్న, మూకిరి రాజు, గోగుల రవీందర్ రెడ్డి, దిగుట్ల లింగయ్య, మామిడి సంపత్, గోపగోని నవీన్ గౌడ్, మేకల శ్రీనివాస్, గడకులం కల్యాణ్, పిట్టల వెంకటి, వెంకటేష్ తదితరులున్నారు.

## రాజ్యాంగంతోనే దళిత, బహుజన వర్గాల అభివృద్ధి

### - సింగరేణి ఆర్జీ I జీఎం కల్వల నారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించి భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని దళిత, బహుజన వర్గాల అభివృద్ధి జరుగుతుందని, అన్ని రకాల హక్కులు కల్పించబడుతున్నాయని సింగరేణి ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ అన్నారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని కొత్తకూరగాయల మార్కెట్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రామనికి సింగరేణి ఎసీ , ఎస్టీ చీఫ్ లైజన్ ఆఫీసర్, ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ, సంఘం కేంద్ర జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్ రావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. కార్యక్రమంలో ఏరియా లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ సభ్యుడు జిమ్మిడి మల్లేష్, సెంట్రల్ కమిటీ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ కల్వల శంకర్, మిట్టపల్లి కుమారస్వామి, జనగామ మల్లేష్, గడ్డం శంకర్, కొమ్ము రాకేష్, సతీష్, ఓం ప్రకాష్ తదితరులున్నారు.

## నారాయణ స్కూల్లో మాస్టర్ చెఫ్ ప్రోగ్రామ్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



పాఠశాలకు,తల్లిదండ్రులకు మధ్య అనుబంధాన్ని పెంపొందించాడానికి మాస్టర్ చెఫ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించమని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ బాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం నగరంలోని బ్రాహ్మణ వీధిలోని నారాయణ విద్యా సంస్థలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సమైక్య స్ఫూర్తిని,ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే దిశగా యాజమాన్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎమ్ చైతన్యరావు,కోఆర్డినేటర్ రవళి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అథితులు మాట్లాడుతూ మేదావి, విద్యావేత్త, న్యాయాకోవిదుడు డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలు కేవలం బారతదేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వెలగొందినాయని అన్నారు. స్వతంత్ర భారతవాని సామాజిక స్వరూపాన్ని అవగతం చేసుకుని బావి భారతం ఎలా ఉండాలో అని రాజ్యాంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్షనికుడని అన్నారు. బావితరాలకు ఆదర్శంగా



నిలిచిని మహోన్నత నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ చుక్కారెడ్డి, వైస్ ఎంపిపి విజయలక్ష్మి చందు, మార్కెట్ వైస్ చైర్మెన్ రాజశేఖర్, కౌన్సిలర్ శ్రీనివాస్, మహేష్, స్వతంత్రభారతి నరేష్, దండే జమున క్రిష్ణ, మానస గంగయ్య, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూ, ఎస్సై ఉపేంద్రచారి, ఆర్ అరుణ్, ఎంపిటిసి లక్ష్మి నారాయణ, మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మాజీ ఎంపిటిసి రత్నం, టిఆర్ఎస్ మండలాద్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, మాల మహానాడు మండల అద్యక్షులు చంద్రయ్య, కడారి రాజలింగం, శంకర్, టిఆర్ఎస్‌వి నరేష్‌రావణ్, బందారపు అజయ్, ప్రశాంత్, శ్రీదర్, భీంరాజ్, అరవింద్, విద్యాసాగర్, మహేష్, కుమార్, అనిల్, హరిష్, శ్రీనివాస్, విక్రమ్, శ్రీకాంత్, అజయ్, రోహిత్, రిషి, అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘాల అద్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## కోరుట్ల వార్త

## క్రీడాకారులకు యజమాన్యం పెద్దపీట వేస్తుంది

### -జీయం రాధాకృష్ణ

రామగిరి, డిసెంబర్06, ప్రభాతవార్త



సింగరేణిలోని కార్మిక క్రీడాకారులను పోత్సహించడంలో భాగంగా సింగరేణి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో పెద్దపీట వేస్తోందని దీనిని సద్వినియోగం చేసుకొని ఏరియా బహుమతులు గెలుచుకోవాలని ఆర్జీ3 ఇంచార్జీ జీయం ఎన్.రాధాకృష్ణ మంగళవారం అన్నారు. రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సెంటినరీకాలనీ రాణి రుద్రదేవి క్రీడా ప్రాగంణంలో కంపెనీ స్థాయిలో జరుగుతున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ఏరియాల నుంచి పోటీల్లో పాల్గోనడంకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సంస్థలోని క్రీడాకారులను పోత్సహించడంలో భాగంగా ప్రత్యేక ప్రణళికలతో పెద్దపీట వేస్తోందన్నారు. దీనిని సంస్థలోని క్రీడాకారులు వినియోగించుకుంటూ కంపెనీ స్థాయిలో నిర్వహించే క్రీడాల్లో ప్రతిభను కనపర్చి ఏరియాకు మంచి గుర్తింపుతో పాటు బహుమతులను తీసుకురావాలని ఆంకాక్షించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారుల అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, స్పోర్ట్ గౌరవకార్యదర్శి నాగేశ్వర్ రావు, ఎలీషా, సీతారామం, విలాస్ శ్రీనివాస్ పోద్దార్, స్పోర్ట్ సూపర్‌వైజర్ సుందర్ రాజు, స్పోర్ట్ కోఆర్డినెంటర్ వెంకటేశ్వర్లు, క్రీడాకారులు, తదితర అధికారలున్నారు.

## వైభవంగా జ్ఞాన సరస్వతి నగర సంకీర్తన

### -సంకీర్తనల పోటెత్తిన భక్తులు విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన నగర సంకీర్తన అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని మార్కండేయ టెంపుల్ మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా, పోస్టాఫీస్ మీదుగా పురవీదుల గుండా అమ్మవారి ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి ప్రధాన ఆలయంగా ఉపాలయాలుగా లక్ష్మిదేవి, లలితాదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయుడు, మానసాదేవి, నవగ్రహ మండపాలను నిర్మించారు. ఈ సందర్భంగా వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అమ్మవారిని వైభవ్వేతంగా అలంకరించి ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నుండి విద్యార్థులుసంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. వారి సామాజిక సేవలను అందించారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సుంకేదివేన, ట్రస్మా రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్రావు, ఆలయ నిర్వాహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తిశ్రీనివాస్ , తమ్మడి కనకరాజు, నాగతో వినోద్‌కుమార్, దేవానంద్, కడారి రవికుమార్, కుర్మచలం రత్నాకర్ మొలుమురి రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహా ఏర్పాటుకు చేస్తామని సీయం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించడం హర్షనీయమని సర్వాయి పాపన్న మోకు దెబ్బ జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆదిపెల్లి మహేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటకు స్వాగతిస్తున్నామని, గౌడ సంఘ సభ్యుల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఛలో జగిత్యాల గులాబీ గర్జన

కథలాపూర్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించే గులాబీ గర్జనను విజయ వంతం చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలతో పాటూ భూషన్ రావుపేట్ గ్రామంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమావేశానికి తరలివెల్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు,మహిళా సంఘాల లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

## గర్వించదగిన ప్రముఖుల్లో అంబేద్కర్ ముఖ్యుడు-శెంకేషి

రామగిరి, డిసెంబర్06, ప్రభాతవార్త



ప్రపంచం గర్వించదగిన ప్రముఖుల్లో అంబేద్కర్ ముఖ్యుడని మండల తెరాసా పార్టీ అధ్యక్షులు శెంకేషి రవీందర్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరిచుకొని రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల విగ్రహానికి టీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖుల్లో అంబేద్కర్ ఒకరని అన్నారు. భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కుల నిర్మూలన కొరకు చేసిన కృషి మరువలేనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాపుబోయిన శ్రీదేవి, ఆయా గ్రామాల సర్పంచులు, అల్లం పద్మ, బడికెల విజయ, పల్లె ప్రతిమ, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కాపురబోయిన భాస్కర్, ఆసం తిరుపతి, గద్దల శంకర్, బుర్ర శంకర్ గౌడ్, కొలిపాక సత్తయ్య, గాఎజుల ప్రసాద్ తదితరులున్నారు.

## వైభవంగా “ఆరట్టు” ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



అయ్యప్ప మండల దీక్షలో భాగంగా శబరిమలలో నిర్వహించే “ఆరట్టు” ఉత్సవాన్ని పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులను స్థానిక మహదేవ స్వామి దేవాలయానికి తీసుకువచ్చి కోనేరులో చక్రస్నానాలు నిర్వహిచి, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. అనంతరం స్వామివారిని రథంపై అలంకరించి పట్టణంలోని వీధుల గుండా అయ్యప్ప ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు చేపట్టిన పేటతుల్లి ఆకట్టుకుంది. ఉత్సవదాతలుగా యాదగిరి వరప్రసాద్‌రావు-ఉమారాణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, అర్చకులు పాలెపు రాముశర్మ, గురుస్వాములు తోట రాజు, జుంబర్తి రమేష్, మరిపెల్లి రవిగౌడ్, గట్ల ఆనంద్, శ్రీనివాస్, క్రాంతి, నాగరాజు, వినోద్, మధు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## 10న హ్యాండ్ బాల్ సెలక్షన్స్

రామడుగు ప్రభాతవార్త:

ఈనెల 10న ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు అద్యక్షులు కార్యదర్శి వీర్ల వెంకటేశ్వరరావు, బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలతో ఎంపికైన క్రీడాకారులు 17వ తేది నుండి 19 వరకు సిద్దిపేట్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గోంటారని వారు ప్రభాకర్ మూల వేంకటేష్ కోచ్‌లు ఇరువురికి రిపోర్టు చేయాలని తెలిపారు.

## పలు గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కనగర్తి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి లక్ష్మణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చొప్పరి రాజయ్య, కార్యదర్శి ఆది సతీష్, నాయకులు ఉడిగే సదయ్య, రాయిల్లా రాజేశం, తాళ్ళపల్లి శ్రీనివాస్, రమేష్, గసెట్టి రాజయ్య, కన్నె రాజయ్య, జాగిరి అంజి గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్, తాళ్ళపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి

**రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు న్యాయం**

**అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**

**గొల్లపల్లి ఎఎంసి చైర్మన్ హనుమండ్లు**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేసిన గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌటుపల్లి తిరుపతి.ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ హనుమండ్లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత



డా.బిఆర్ అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి మన భారతదేశంలో జన్మించడం మన భారతీయులందరం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ప్రపంచంలోని అతిపెద్ద భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. చౌటుపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజల్లో నింపడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని, అందులో భాగంగానే హుస్సేన్ సాగర్ తీరంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని,అలాగే తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేసి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయ నటువంటి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని ,అంబేద్కర్ స్పూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేరిపోతుల నరేష్, గ్రంథాలయ డైరెక్టర్ మారం బాబు,టిఆర్ఎస్ నాయకులు కచ్చు కొము రయ్య, భోజనపు శ్రీనివాస్, రాజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు కోడిగ్రుడ్లు, అరటి పండ్లు పంపిణీ

*కొడిమ్యాల ప్రభాతవార్త:*



కొడిమ్యాల జడ్పిహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో పిఈటి నేరెళ్ళ మహేష్ ఆధ్వర్యంలో 20 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు గత రెండు నెలలుగా ఫిజికల్ ఈవెంట్స్ కొరకు ఫ్రీ కోచింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా ఉదయం నాయకులు నరసింహారెడ్డి 20 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు కోడిగ్రుడ్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల ఫిజికల్ ఈవెంట్స్ అయిపోయే వరకు ఈ నెల 29వ తేదీ వరకు ఉచితంగా ప్రతిరోజు కోడిగ్రుడ్లు, అరటిపండ్లు అందిస్తానని తద్వారా ఈవెంట్స్‌లలో మంచి ప్రతిభ చూపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుజ్జం నర్సయ్య, రాపర్తి సత్యం, రాపరి లక్ష్మన్, కృష్ణంరాజు, జూనియర్ కాలేజ్ లెక్చరర్ ప్రభాకర్, సుమన్, పిఇటిలు నేరెళ్ళ మహేష్, డేవిడ్ సన్, రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు కోడిగ్రుడ్లు, అరటి పండ్లు పంపిణీ

*కొడిమ్యాల ప్రభాతవార్త:*



కొడిమ్యాల జడ్పిహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో పిఈటి నేరెళ్ళ మహేష్ ఆధ్వర్యంలో 20 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు గత రెండు నెలలుగా ఫిజికల్ ఈవెంట్స్ కొరకు ఫ్రీ కోచింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా ఉదయం నాయకులు నరసింహారెడ్డి 20 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు కోడిగ్రుడ్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల ఫిజికల్ ఈవెంట్స్ అయిపోయే వరకు ఈ నెల 29వ తేదీ వరకు ఉచితంగా ప్రతిరోజు కోడిగ్రుడ్లు, అరటిపండ్లు అందిస్తానని తద్వారా ఈవెంట్స్‌లలో మంచి ప్రతిభ చూపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుజ్జం నర్సయ్య, రాపర్తి సత్యం, రాపరి లక్ష్మన్, కృష్ణంరాజు, జూనియర్ కాలేజ్ లెక్చరర్ ప్రభాకర్, సుమన్, పిఇటిలు నేరెళ్ళ మహేష్, డేవిడ్ సన్, రాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

*కొడిమ్యాల ప్రభాత వార్త:*



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ రూప శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో క్రియాశీలక పాత్ర పోషించినారనీ పేరొంటూ, అతని ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్ళుటకు విద్యార్థులు ముందుండాలని సూచించారు. అడ్వకేట్ మంద రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగుతూ, సమాజంను చైతన్య పరుస్తూ, శాస్త్రీయ దృక్పథం పెంపొందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం బారత రాజ్యాంగ రచనలో డా. బి.ఆర్. అంబేద్కర్ క్రియాశీలక పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. పి. తిరుపతి, అధ్యాపకులు ఇందుర, నర్సయ్య, బాలకృష్ణరెడ్డి, ప్రభాకర్, జయపాల్‌రెడ్డి, భాస్కర్, సుమన్, జయశీల, అనిల్‌కుమార్, బాలాజీసింగ్, ప్రవీణ్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం

**బానాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్**

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*





విద్యతోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమవుతుందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ పేర్కొన్నారు.బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి.రామకృష్ణ అధ్యక్షతన డా.బిర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని "మానవ విలువలు కాపాడుదాం-మూఢనమ్మకాలు నిర్మూలిద్దాం" అనే అంశంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మంత్రాలు,మహిమలు,దయ్యాలు భూతాల పేరుతో భూత వైద్యులు,దొంగ స్వాములు అమాయకులైన ప్రజలను ఆర్థికంగా సామాజికంగా దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రాలు మహిమలను విశ్వసించకూడదన్నారు.విద్యార్థులు విద్యార్థి దశలోనే సైన్స్‌పై అవగాహన పెంచుకొని మూఢనమ్మకాలను వీడాలని,దొంగ స్వాములు బాబాలు భూత వైద్యులు మూఢనమ్మకాల పేరుతో చేసే మోసాలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థుల ముందు నరేష్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందజేశారు.కత్తిని కడుపులోకి దించుకోవడం,నీటిలో రంగులు సృష్టించడం,ఇసుక నుండి కాయిన్స్ తీయడం,నోట్లో మంటలు లేపడం,విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం,ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం,వేపాకులపై నీటితో మంటలు లేపడం,ఉరితాడు మాయం చేయడం,లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

**సీనియర్ సీటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సీనియర్ సీటిజన్స్,పెన్షనర్స్ జిల్లా,డివిజన్,మండల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సీటిజన్స్,దివ్యాంగుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి,రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సీనియర్ సీటిజన్స్,పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి,జగిత్యాల జిల్లా కేంద్రంలో నగదు రహిత వైద్య సేవల కోసం వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,వెల్‌నెస్



కేంద్రం జగిత్యాలలో ఏర్పాటుకు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు విన్నవించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కోరుట్ల,మెట్‌పల్లి డివిజన్ కేంద్రాల్లో సీనియర్ సిటీజన్స్,పెన్షనర్ల సంఘాల ఏర్పాటు చేసిన సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్స్,సీనియర్ సీటిజన్స్ అధిక సంఖ్యలో తరలివచ్చి సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్.దేశాయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,పిసి.హన్మంత్‌రెడ్డి,వెలముల ప్రకాష్‌రావు, ఎండి.యాకూబ్,పబ్బా శివానందం,రాజ్‌మోహన్,ఒజ్జెల బుచ్చిరెడ్డి, ఎస్.కమలాకర్, సైఫోద్దీన్, సత్యనారాయణ, నారాయణ, గంగాధర్, హన్మండ్లు, గంగారెడ్డి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్‌కు ఘన నివాళులు

*రామడుగు ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌కు మండల కేంద్రంతో పాటు వెలిచాల గ్రామంలో మంగళవారం ప్రజాప్రతినిధులు అధికారులు దళిత సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయనను బావితరాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ పంజాలప్రమీల జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్సై కొంపెల్లి అంజయ్య, మాల మహానాడు సంఘం జిల్లా కన్వీనర్ కాడే వంకర్, పులి ఆంజనేయులు, జవ్వాజి అజయ్, ఐక్యత యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## జంజర్ల స్వామి రోడ్డు ప్రమాదంపై వేగవంతంగా విచారణ జరపాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం బిట్టుపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందున్న సూరయ్యపల్లి గ్రామానికి చెందిన జంజర్ల వెంటస్వామి సంఘటపైన పోలీసులు వేగవంతంగా విచారణ జరపాలని సూరయ్యపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆర్ల వెంకన్న, వార్డు సభ్యులు ఎరుకల సురేశ్‌పుష్ప, మల్లేశ్,చెరుకుతోట శారద, నాగలక్ష్మి, న్యాయవాది ఆర్ల నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. రోడ్డు ప్రమాదం జరిగి నాలుగు రోజులైన ఇంతవరకు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు గుర్తించలేకపోయారని అంబేద్కర్ సంఘాల నాయకునికగా అనేక సంవత్సరాలు పనిచేసిన జంజర్ల స్వామికి న్యాయం జరగకపోతే సామాన్యునికి ఏలా న్యాయం జరుగుతుందని వారు అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. జంజర్ల స్వామికి ఏలాంటి అన్యాయం జరిగినా భవిష్యత్తులో జరుగబోయే పరిణామాలకు అధికారులే భాద్యత వహించాలని వారు పేర్కొన్నారు.

## రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలని అభివృద్ధికి సహకరించండి

### - ఆర్డీవోకు వినతిపత్రం అందించిన సర్పంచ్ శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనిలోని రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలాలను గ్రామపంచాయితీకి అప్పగించే విధంగా చర్యలు తీసుకునే విధంగా సింగరేణి అధికారుల ద్వార సహకరించాలని గ్రామసర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర ంలో మంగళవారం ఆర్డీవో వీరబ్రహ్మాచారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ్చపల్లి గ్రామ ప్రజలకు అందించిన 578ప్లాట్ల ప్రతి ఒక్క పిడిఎఫ్‌డి 242 గజాల ఇంటిస్థలాన్ని కేటాయించారని అదేవిధంగా గ్రామపంచాయితీ కార్యలయం, అంగన్‌వాడీ సెంటర్, వాటర్‌ట్యాంకు, ప్రాథమిక పాఠశాల, పార్కుస్థలం, స్మశానవాటిక కాలిస్థలం రోడ్లు తో పాటు గ్రామపంచాయితీ భవిష్యత్తు అవసరాల కోసం రోడ్డుపక్కల ఉన్న ఖాళీస్థలాలను గ్రామపంచాయితీకి అప్పగించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిరియాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ గుర్రాల సదానందం, నామని రాజు, కనవేన శ్రీధర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన అరికిల్ల రాధ, ఎలుగటి పోసాని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వీరి కుటుంబ ధీన స్థితిని ముత్తారం గ్రామానికి చెందిన తెరాసా నాయకుడు వెలుమరెడ్డి సంజీవ రెడ్డి మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బర్ల రునీల్ కుమార్‌కు తెలిపాడు. దీంతో చలించిన రునీల్ మృతుల ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పన ఆర్థిక సహాయాన్ని వెలుమ రెడ్డి సంజీవ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందించారు. ఆర్థిక సహాయం చేసిన రునీల్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



సమాజంలోని ఉన్నత వర్గ ప్రజలు పేదలు,అణగారిన వారిపై తీవ్రమైన దారుణాలకు, దోపిడీకి పాల్పడుతున్న సమయంలో భారత దేశంలో జన్మించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ మాధవి, ఎమ్‌పిడీవో జయశ్రీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక నాయ్యవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త అని, అతను దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రేరేపించడమే కాకుండా అంటరానివారి(దళితుల) పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన గొప్ప మహానీయుడని అన్నారు. మహిళలు, కార్మిక హక్కులకు మద్దతు ఇవ్వడమే గాక స్వతంత్ర భారత దేశపు మొదటి న్యాయమంత్రి, భారత రాజ్యాంగం యొక్క ప్రధాన వాస్తు శిల్పి, భారత రిపబ్లిక్ వ్యవస్థాపకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనుమల్ల గణపతి, కంకణాల సురేందర్ రెడ్డి, వంగ రామకృష్ణ, కందాల కొమురెల్లి, మాదాసు మొగిళి, పొడేటి వేణు, రేనుకుంట్ల తారకరాం, మడిపల్లి చక్రపాణి, రామంచ రాకేష్, కందే స్వామిదాస్, మారపల్లి కుమార్, రావుల పరుషరాం, కనుమల్ల సంపత్, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ రూప శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో క్రియాశీలక పాత్ర పోషించినారనీ పేరొంటూ, అతని ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్ళుటకు విద్యార్థులు ముందుండాలని సూచించారు. అడ్వకేట్ మంద రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగుతూ, సమాజంను చైతన్య పరుస్తూ, శాస్త్రీయ దృక్పధం పెంపొందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం బారత రాజ్యాంగ రచనలో డా. బి.ఆర్. అంబేద్కర్ క్రియాశీలక పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. పి. తిరుపతి, అధ్యాపకులు ఇందుర, నర్సయ్య, బాలకృష్ణరెడ్డి, ప్రభాకర్, జయపాల్‌రెడ్డి, భాస్కర్, సుమన్, జయశీల, అనిల్‌కుమార్, బాలాజీసింగ్, ప్రవీణ్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో శాస్త్రీయ పద్దతిలో గణిత సమస్యల పరిష్కారం

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు శాస్త్రీయ పద్దతిని అవలంభిస్తున్నామని పారమిత విద్యా సంస్థల చైర్మన్ ప్రసాద్‌రావు అన్నారు. మంగళవారం నగరంలోని మంకమ్మతోట పారమిత పాఠశాలలో నిర్వహించిన, శాస్త్రీయ పద్దతిలో గణిత సమస్యల పరిష్కారం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు హాజరయ్యారు. శాస్త్రీయ పద్దతిలో కొనసాగుతున్న గణిత సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నూతన పద్దతుల్లో, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యా బోధాన కొనసాగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లోని అభ్యసన వైకల్యాలను తొలగించి, పారమిత పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ ప్రశాంత్ కుమార్, ఆనంద కమలాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుహెచ్‌లో అంబేద్కర్ వర్దంతి

కొడిమ్యాల ప్రభాత వార్త:



జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల జగిత్యాల నాచుపల్లిలో డా. బి.ఆర్.అంబేడ్కర్ వర్దంతి సభ మరియు రక్త దాన శిబిరము జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల జగిత్యాల, నాచుపల్లిలో మంగళవారం రోజున డా. బి.ఆర్.అంబేద్కర్ వర్దంతి సభ మరియు రక్త దాన శిబిరము కళాశాల యన్ఎస్ఎస్ ఆద్వర్యంలో నిర్వహించినారు. కళాశాల యన్ఎస్ఎస్ ఆద్వర్యంలో-రెడ్ క్రాస్ సొసైటి, కరీంనగర్ మరియు లయన్స్ క్లబ్, గంగాధర వారి సౌజన్యంతో రక్త దాన శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను మొదటగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డి. రమేష్ రక్త దానం చేసి ప్రారంభించారు. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి మొత్తం 60 యూనిట్లు రక్తదానం చేసినారు. మరియు యన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యస్. ప్రవీణ్‌కుమార్, పి. సంగీత, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త.



బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. అంబేద్కర్ 66వ వర్థంతి వేడుకలను మండలంలోని కేశనపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల అందరికీ సమానంగా హక్కుల కల్పించిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ గౌడ్, బక్కతట్ల కుమార్, దాసరి చంద్రమౌళి గౌడ్, ఇనుమలు ప్రదీప్ కుమార్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని ఓడేడు గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతికి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ హాజరై అంబేద్కర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రత్నస్వామి, మోతే రాజేష్, రత్న నాగరాజు, రొడ్డ శ్రావణ్, సందీప్, నవీన్, మేరుగు సుధాకర్, పాల సిద్దార్థ, అజయ్, సమ్మయ్య, నర్సయ్య, మరేపల్లి దినేష్ తదితరులున్నారు.

# పేదోడు అభివృద్ధి చెందితే అడ్డగోలుగా మాట్లాడుతారా !

**- ఇకనైన కాంగ్రెస్‌పార్టీ వారికి జ్ఞానోదయం కావాలి**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



పేదోడు అభివృద్ధి చెందితే కాంగ్రెస్‌పార్టీవారు జీర్ణించుకోలేకపోతున్నారని మంథని ప్రాంతంలో గుమస్తాగా పనిచేసి నేడు ఆర్థికంగా ఎదిగి లక్షల వ్యాపారం చేస్తున్న గరీబు బిడ్డ కడియాల రాజలింగును ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజలింగు వ్యాపారసంస్థలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో బిసి బిడ్డలు ఆర్థికంగా పైకివస్తే కాంగ్రెస్ పార్టీ వారు సహించలేకపోతున్నారని బిసి బిడ్డలు డబ్బులు సంపాదిస్తే ఎవరినో దోచుకోని సంపాదించాడని విమర్శలుచేస్తున్నారని ఆయన అన్నారు. మంచి సంకల్పంతో పట్టుదలతో వ్యాపారాలు చేస్తే ఎదైనా సాధించవచ్చునని ఆయన అన్నారు. దీనికి నిదర్శనం కడియాల రాజలింగు అన్నారు. రాజలింగు ఎదుగుదలకు వెనుకా ముందు ఎవరో ఒకరు ఆర్థికంగా సహకారం అందిస్తేనే అతడుఎదిగాడని అదేవిధంగా తన విషయంలో కూడ జరిగిందన్నారు. తాను సంపాదించుకున్నదంతా మంథనిలో ఖర్చు చేస్తున్నానని ఇక్కడే ఆస్థులను కొనుగోలు చేస్తున్నానని ఆయన అన్నారు. కాని కాంగ్రెస్ నాయకులు సంపాదించుకున్నది హైదరాబాద్, బెంగుళూర్, ఆమెరికాలో దాచు కుంటున్నారని ఆయన ఆరోపించారు. ఒకప్పుడు ఆర్తికంగా ఇబ్బందులు పడ్డ తాము మంచిగా బతకాలని కొరు కోవటం తప్పాఅని ఆయన అన్నారు. చి త్రీకరిస్తున్నారని ఇప్పటికైన కళ్లు తెరిచి కాంగ్రెస్ నాయకులు ఏది మంచి ఏది చెడు తెలుసుకో వాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పిచైర్మన్ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణఅధ్యక్షుడు బత్తుల సత్య నారాయణతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికల విధుల్లో సీనియారిటి పరిగణించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల విధుల్లో సీనియర్‌టి ప్రకారం విధులు కేటాయించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ రెడ్డి అన్నారు. సెస్ ఎన్నికల్లో విధుల కేటాయింపులకు వినతి పత్రం మంగళవారం సెస్ ఎండి రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జూనియర్లకు ప్రిసైడింగ్ అధికారులుగా సీనియర్లకు అసిస్టెంట్ అధికారులుగా విధులు కేటాయించాయరని పేర్కొన్నారు. సెస్ ఎన్నికల్లో సీనియార్టి పరిగణిలోకి తీసుకొని విధులు కేటాయింపు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, రమానాథ్, మల్లారపు పురుషోత్తం, వాసుదేవరావు, చంద్రశేఖర్, బాలచందర్, రాజు, దేవేందర్, కృష్ణ, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువైన పుస్తకాలు అందించిన డాక్టర్ ప్రసాదరావు

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 06, ప్రబాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని ప్రముఖ డాక్టర్ కందేపి ప్రసాదరావు లక్ష రూపాయల విలువైన పుస్తకాలను జన విజ్ఞాన వేదికకు అందించారు. పట్టణంలోని సృజన్ చిల్డ్రన్ హస్పిటల్ డాక్టర్ ప్రసాదరావు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాద్యులు టి శ్రీనాథ్‌కు పుస్తకాలను అందజేశారు. తమ హస్పిటల్ తరపున విద్యార్థులకు 1200 సైన్స్ పుస్తకాలను జన విజ్ఞాన వేదిక సంస్థకు అందించామని డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ అవగాహన, సైన్స్ పట్ల అవగాహన పెంచుకునేందుకు లక్ష రూపాయల విలువైన రచనలను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పుస్తకాలను వినియోగించుకోవాలని కోరారు.

## ఆర్డీవోను సన్మానించిన కాంగ్రెస్ బిసిసెల్ నాయకుడు

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్డీవోగా నియమితులైన బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అయిన వీరబ్రహ్మాచారిని మంగళవారం మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసిసెల్ నాయకులు మాట్లాడుతూ మంథని పట్టణంలో బిసి సంక్షేమ భవనానికి స్థలం కేటాయించే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు గోటికార్‌కిషన్, జిల్లా బిసిసెల్ నాయకుడు మాచిడి రవితేజగౌడ్, బిసిసెల్ మున్సిపల్ అధ్యక్షుడు భండారి ప్రసాద్, ప్రధానకార్యదర్శి కందుకూరి రామూర్తి, నాయకులు గుండేటి రాజబాబు, ఊరుగొండ గణేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, గుండా రాజు, బూస ఆశోక్, నాంపల్లి సతీష్, సత్యంగౌడ్, కిరణ్, రాజూగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

ప్రభాతవార్త,గంగాధర..



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశ:ంకర్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్థంతి సదర్బంగా బూర్గుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అంబేద్కర్ ఆఆశయాలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈకార్యక్రమంలో బూర్గుపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గడ్డం స్వామి, ఎంపిటిసి దూలం లక్ష్మి శంకర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ సాగి రమ్మ మహిపాల్‌రావు, ఆడెపు సత్యం, తడగొండ అజేయ్, విజయ్ వినయ్, శ్రీధర్, జవ్వాజి మహేష్, మహేష్, రవి, వేణు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## అంబేడ్కర్ చూపిన మార్గంలో అందరు నడవాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జడ్పీచైర్మన్ పుట్ట మదు అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు దళితులకకు ప్రతి ఒక్కరికి సమానత్వం ఉండాలని పాటుపడిన మహనుభావుడు అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగలో ఆయన ప్రతినిత్యం ప్రజల మద్యనే ఉన్నాడన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పిచైర్మన్ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణఅధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి టేక్‌టైల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యంగం ప్రకారం తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరు అత్మగౌరవంతో జివించాలనే బిఆర్ అంబేద్కర్ అశయలకు అనుగుణంగా సాధికారిత దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సి, ఎస్టి, బీసి మైనార్టి వర్గాల అభివృద్ధికి కృషి చేస్తు వివిధ సంక్షేమ పథకాల ప్రజలందరికి అందజడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు బొల్లి రాంమెహన్ మాన్య రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని వారన్నారు. అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు తాళ్ళపల్లి అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి, తాళ్ళపల్లి దుర్గయ్య, అంబాల కుమార్, తాళ్ళపల్లి రాజు, తాళ్లపల్లి రాజయ్య, తాళ్లపల్లి కొమురయ్య, ఎల్లయ్య, కనకయ్య, పెద్ద రాజయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చెట్లను తొలగించిన గ్రామస్థులు

## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చెట్లను తొలగించిన గ్రామస్థులు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని మండలం బిట్టుపల్లి ప్రధాన రహాదారిపైన రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల కొమ్మలను బిట్టుపల్లి, గద్దలపల్లి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో యువకులు శ్రమదానం చేసి తొలగించారు. మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు యువకులు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లకొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు పోగుల సదానందం, బుద్దార్థి రవి మాట్లాడుతూ ఈ రహాదారిపై నుండి నిత్యం అనేక మంది ప్రయాణిస్తుంటారని



అదేవిధంగా భారీ వాహనాలు, ఇసుకలారీలు విపరీ తంగా వెళ్లటంతో ఎప్పుడేం ప్రమాదం జరుగు తుందో తెలియని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. రోడ్లపైకి చెట్లకొమ్మలు అడ్డుగా రావటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవటంతో ప్రమాదాలు జరుగు తున్నాయని వారు పేర్కొన్నారు. శనివారం ఇదే రహాదారిపైన సూర య్యపల్లి గ్రామానికి చెందిన జంజర్ల స్వామి అనే రైతు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని వారు తెలిపారు. గత సంవత్సరం ఇదే రహా దారిపైన లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మరణించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ముత్యాల లింగయ్య, అంభీరుబాపు, కట్టెకోళ్ల సమ్మయ్య, గోగుల రాజిరెడ్డి, సతీష్, చెరుకుతోట భగత్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం బిజెపి కృషి చేస్తుంది

## బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాణ ప్రదాత డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని, కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లా డుతూ అంబేద్కర్ ఆలోచనా విధానం, భారత రాజ్యాంగం నేడు దేశానికి దిక్సూచిగా మారాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందనీ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, అంటరానితనం, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి, దేశానికి రాజ్యాంగాన్ని అందు బాటులోకి తీసుక వచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రాజ్యాంగం లేని భారత దేశాన్ని ఊహించు కోలేమని, దేశ భవిష్యత్, ప్రజల కోసం అంబేద్కర్ సారధ్యంలో అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం తోనే అందరికి ప్రతి ఫలాలు లభిస్తున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆలోచనా విధానాలను అనుసరించాలని కోరారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బిజెపి ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశా యాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆరో పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్పు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడడమే అందుకు నిదర్శనమని వెల్ల డించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం హైదరా బాద్‌లో ఏర్పాటు చేస్తామన్నా, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అమల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫల మైందన్నారు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధులు జానపట్ల స్వామి, ఊగిలె సుధాకర్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జమాల్, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జమాల్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు, తుర్పాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## - ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బాలకిషన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శంకరపట్నం మండలం లోని తాడికల్, కేశవపట్నం, కల్వల, కన్నాపూర్ గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గద్దపాక, అర్కండ్లలో రేషన్ దుకాణాలను, కన్నాపూర్ గ్రామంలో రజక, యాదవ కమ్యూనిటి భవనాలు, పాల కేంద్రాన్ని, అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... యావత్ భారత దేశంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి



బహుజనుల కోసం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం సాహెబ్ కల్పించిన రిజర్వేషన్ల ఫలితంగానే నేను ఎమ్మెల్యేను, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ బహుజనులు, కన్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకట రమణా రెడ్డి, ఎమ్మెల్యే బాలకిషన్ అండతో సుమారు 2 కోట్ల రూపాయలకు పైన నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. కన్నాపూర్ ధర్మారం గ్రామాల మరింత అభివృద్ధి పథంలోకి ఎమ్మెల్యే అండతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ గెలిపించు కోవాలని సర్పంచ్, జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి సరోజన, వైస్ ఎంపిపి రమేష్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, సర్పంచులు కాటం వెంకట రమణారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సుజాత, రజిత, రేణుక, భద్రయ్య, రాజయ్య, ఎంపిటిసిలు మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, వరలక్ష్మి సంపత్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, అంబేద్కర్ సంఘ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

చదువుతో పాటు యువత క్రీడల్లో రాణించాలని ఎన్ఆర్ఐ డా. గంఢ్ర విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని సాతారాం గ్రామంలో ఎన్ఆర్ఐ డా. గంఢ్ర విద్యాసాగర్‌రావు విఎస్‌జి అసిస్ట్ ఫౌండేషన్ ద్వారా రూ.3,60,000 నిధులతో జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో గ్రామ యువతకు, ప్రజలకు ఉపయోగపడే ఒపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించి యువత తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఎంపిటిసి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు విడిసి చైర్మెన్ హన్మంత్‌రెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శనీయుడు అంబేద్కర్

## - కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్

*మంథని - ప్రభాతవార్త*



భారతరాజ్యాంగ నిర్మత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శనీయుడని ఆయన స్పూర్తితో ప్రతి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని స్తానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సమానత్వం కోసం అంబేద్కర్ ఎనలేని కృషిచేశాడని ఆయన రాసిన రాజ్యాంగం ద్వార రిజర్వేషన్లతో నేడు కోట్లాది మంది అభివృద్దిలోకి వచ్చారని ఆయన చూపిన మార్గంలో అందరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకుడు జంజర్ల శేఖర్, నూకల బానయ్య, పోలు శివ, బూడిద శంకర్, గణేష్, మద్దెల రాజయ్య, కౌన్సిలర్లు పెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, చంద్రు రాజమల్లు, భండారి ప్రసాద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఎరుకల ప్రవీణ్, గోటికార్‌కిషన్, కాసిపేట బాపు, మంథని కరుణకృష్ణ, మంథని సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరికి స్పూర్తి ప్రదాత

## - అంబేద్కర్‌కు నివాళులు ఆర్పించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

*మంథని - ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంతో పాటు ప్రపంచ దేశాల్లో ఉన్న భారతీయులందరికి స్పూర్తి ప్రధాత అని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం కర్నాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో ఆయన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అంబేద్కర్ సామాజంలోని అన్నివర్గాలకు సమానత్వం కోసం పోరాటం చేశాడని అదేసూర్తింతో రాజ్యాంగం ద్వార రిజర్వేషన్లను అమలు చేసిన గొప్పవ్యక్తి అన్నారు. ఆయన చూపిన మార్గంలో అందరు నడుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దాతల కోసం ఎదురు చూపులు

*ముత్తారం, ప్రభాతవార్త.*

తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథగా మిగిలి కూలీ చేసుకుంటూ జీవనం



కొనసాగిస్తున్న ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన గోష్కి నవీన్ దాతల సహకారం ఎదురు చూస్తున్నాడు. గతంలో కొంత మంది దాతలు ముందుకు వచ్చి నవీన్‌కు గూడు కల్పించేందుకు ఇంటి నిర్మాణం కోసం సహకారం అందించగా వాటితో కొంత వరకు నిర్మాణ పనులు జరిగాయి. అయితే ఆ ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు మళ్లీ దాతల సహకారాన్ని నవీన్ కోరుతున్నాడు. అనాథగా ఉంటున్న తనకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం అందించి తన ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేలా సహకరించాలని కోరుతున్నాడు. సహాయం అందించాలనుకునే దాతలు 9491688861కు సంప్రదించాలని కోరాడు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచి అంబేడ్కర్ ఆశయాన్ని నిలబెట్టాలన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్ర తినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 66వ వర్ధంతి వేడుకలను మండలం కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే రమేష్‌బాబు, మాజీ ఎమె ్మల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బాపురెడ్డిలు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, సర్పంచ్‌లు సరోజసీతారాం, పిడుగు లావణ్యతిరుపతి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సమాన హక్కులు కల్పించిన మహానీయుడు డాక్టర్ బిఆర్.అంబేడ్కర్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాజ్యాంగంతో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహానీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ 66వ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నగర పాలక కమీషనర్ బి.సుమన్ రావు హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అతి పెద్ద రాజ్యాంగం అందించిన డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ప్రపంచ మేధావని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెరాసా సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, పాముకుంట్ల భాస్కర్, జెవి రాజు, దొంతల శ్రీనివాస్, క్రిష్ణవేణి, గాదం విజయ, కవిత, కాల్వ స్వరూప శ్రీనివాస్, కల్వల శిరీష సంజీవ్, వివిధ కుల సంఘాల రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయా జోక్యంతో నష్టాల్లోకి సంస్థ-వాసీరెడ్డి సీతారామయ్య

రామగిరి, డిసెంబర్06, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో రోజురోజుకు పెరుగుతున్న రాజకీయా జోక్యంతో సింగరేణి సంస్థ నష్టాల్లో




కురుకుపోతుందని ఏఐటీయూసీ జనరల్ వాసీరెడ్డి సెక్రటరీ సీతారామయ్య మంగళవారం ఆరోపించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఫిట్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి (మందల రాంచంద్రారెడ్డి) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. సింగరేణిలోని కార్మికులు చెమటవలే రక్తం చుక్కలను అర్పింస్తూ సంస్థకు లాభాలు తేస్తుంటే సంస్థలో రాజకీయా జోక్యంతో వచ్చిన లాభాలను విరాళా రూపంలో ప్రభుత్వ పథకాలకు, తదితర అవసరాలకు తరలింస్తూ సంస్థ అప్పుల్లో నెడు తున్నారని ఆరోపించారు. సంస్థ నుంచి విధ్యుత్ థర్మల్ ప్లాంటుకు సరఫరా చేసిన బొగ్గు బాకాయిలను. అదే విధంగా సంస్థకు రావాల్సి న వందల కోట్లపై బకాయిలను వేంటనే చెల్లించే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజికి నిధులను ఎందుకు కేటాయించారని ప్రశ్నించారు. నిధులు ఇచ్చారే సరే సంస్థలోని కార్మికుల పిల్లలకు కనీసం రిజర్వేషన్ చేయకపోవడం మేంటని ప్రశ్నించారు. వేంటనే ఈ మెడికల్ కాలేజిలో సింగరేణి కార్మికుల పిల్లలకు రిసర్వేషన్ కల్పించాలన్నారు. అదే విధంగా వేజ్‌బోర్డు అమలు సాప్యంను నిరసిస్తూ 9న సింగరేణి వ్యాప్తంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపి ఆయా గనుల మేనేజర్ల విన్నవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, బ్రాంచ్ సెక్రటరీ జూపాక రాంచందర్, సురేందర్, సమ్మయ్య, వెంకటేశం, సాంబ శివరెడ్డి, సదానందం, కనుకయ్య, అధిక సంఖ్యాలో ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

రామగిరి, డిసెంబర్06, ప్రభాతవార్త

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అదే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీర్ దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపి సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరిచుకొని రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3ప్రకారం రాష్ట్రం ఏర్పాడిదన్నారు. ఈ క్రమంలో కేసీఆర్ తెలంగాణలో మొదటిసారి అధికారంలోకి వచ్చే క్రమంలో ఇచ్చిన హామీ దళితుణ్ణి మొదటి ముఖ్యమంత్రి చేస్తామని హామీని నేరవేర్చాలన్నారు. అదే విధంగా దళితులను మూడెకరాల భూ పంపిణీ హామీలు నెరవేర్చాలన్నారు. వేంటనే దళితులకు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, భూమేష్, రాజు, మధూసుదన్, రాజేష్ తదితరులున్నారు.



**ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..**

బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని సెంటీనరీకాలనీ రాణి రుద్రదేవి క్రీడా ప్రాగంణంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆర్జీ3,ఏఎల్‌పి ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంఘం బ్రాంచి ఉపాధ్యక్షులు ఆకునూరి బాలంకూస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఆనంతరం వారు రాసిన రాజ్యాంగంలోని పలు విషాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా ఇంజనీరు ఎలీషా, సీనియర్ సెక్యూరిటీ ఇనుగాల లక్ష్మినారాయణ, ఉదయ్ కుమార్, నాగరాజు, బానేష్, రాజన్న, రమేష్, సమయ్య, శ్రీనివాస్, వ్కెటేశ్వర్లు, తదితరులున్నారు.

## సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్రం కుట్రలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థను ప్రైవేట్ వారికి వేలం ద్వారా అప్పగించేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు కుట్రలు చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని చౌరస్తాలోని తెరాసా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు సంబంధించిన నాలుగు బొగ్గ ్గ బ్లాక్‌లను వేలం ద్వారా ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. త్వదారా త్వరలో సింగరేణి మొత్తాన్ని కూడా ప్రైవేటీకరణ చేసే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. దీంతో కార్మిక వర్గం నిర్వీర్యం అవుతుందని అన్నారు. రామగుండంలో జరిగిన బహిరంగ సభ సందర్భంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేయబోమని చెప్పి, ఆ తరువాత ఈ బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బహిరంగ సభ సందర్భంగా చెప్పిన పచ్చి అబద్ధాలేనా అని ప్రశ్నించారు. ఇక అందరూ కలిసి మెలిసి కొనసాగుతున్న తెలంగాణలో బిజెపి మతవిద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారని అన్నారు.స్థానిక ప్రభుత్వాలను కూల్చివేయడం, గవర్నర్‌తో ప్రజాప్రతినిదులను అవమానపరచడం లాంటి పనులకు బిజెపి పెట్టిన పేరు అని విమర్శించారు. సింగరేణిని కాపాడేందుకు సిఎం కెసిఆర్ ముందుంటారని అన్నారు. బిజెపిని ఎన్నడూతెలంగాణ ప్రజలు నమ్మబోరని అన్నారు. రాబోయే కాలంలో ప్రధాని మోడీకి తెలంగాణ ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు.

## అల్ఫోర్స్‌లో శివపార్వతుల కళ్యాణం

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు లోకకళ్యాణార్థమై ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లి అల్ఫోర్ ఇ టెక్నో స్కూల్,కళాశాల ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శివపార్వతులు కళ్యాణం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక బావనను పెంపొందించుకోవలని తెలిపారు.అత్యంత వైభోవోపేతంగా వేములవాడ రాజన్న ఆలయంలో నిర్వహించే కళ్యాణాన్ని అల్ఫోర్స్ లో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.భగవంతుడి కృపా కటాక్షములు అందరికీ సిద్ధించాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు దృష్టిని మల్లిస్తే ఆయుష్‌ను పెంచుకోవచ్చాని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ధిక్షాపరులు,పురోహితులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను అడ్డుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

**మాజీ ఎంపి పొన్న ప్రభాకర్**

కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటనను అడ్డుకోవడానికి కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పలు సమస్యలపై,గతంలో సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని స్పష్టం చేశారు.7న (బుధవారం) జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న సీఎం కేసిఆర్‌ను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరిలి రావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పార్టీ అధిష్టానం ఆశీర్వదిస్తే బరిలో ఉంటా...



**- దీటి నర్సింలు**

ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలో జరగబోయే సెస్ డైరెక్టర్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎన్నికల బరిలో నిలిచి పార్టీ జెండాను మండలంలోని సెస్ కార్యాలయంపై ఎగురవేసే బాధ్యతను నా భుజస్కందాలపై వేసుకొని నావంతు ప్రయత్నం నేను చేస్తానని గతంలో నేను సర్పంచ్‌గా పోటీ చేసినప్పుడు నాకు సహకరించిన వారితో మంతనాలు జరుపుతున్నానని అందరూ సానుకూలంగా స్పందిస్తున్నారు కావున పార్టీ అధిష్టానం కూడా నన్ను గుర్తిస్తుందనే నమ్మకం నాకుందని మండల రైతులకు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు పాలకులకు అధికారులకు సమన్వయకర్తగా ఉండి వారధిగా పనిచేస్తానని ప్రజల కోరిక మేరకు అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా బరిలో నిలిచి వెరికి తలొగ్గకుండా పార్టీకి ద్రోహం చేయకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి నావంతు కృషిచేస్తానని అధికార పార్టీతో గాని ప్రతిపక్ష పార్టీలతో గానీ కుమ్మక్కై, కోవర్టు రాజకీయాలు నేను చేయనని ఆ నమ్మకం ప్రజలకు నాపై ఉంది కావునే వారికోసం నేను ఈరోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నానని చివరగా పార్టీ ఎవరికి సపోర్ట్ చేయమంటే వారికి నిస్వార్థంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని కోవర్ట్ రాజకీయాలు చేసే వారిని అధిష్టానం ప్రోత్సహించవద్దని అంతిమంగా సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేస్తున్నాని కాంగ్రెస్ పార్టీ నాయకులునర్సింలు మీడియాతో తెలిపారు.

## భూ కుంభకోణాన్ని వెంటనే బయటపెట్టండి



**- టిపిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త : భూ కుంభకోణాన్ని వెంటనే బయటపెట్టాలని టిపిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం చేతుల్లో ఉన్నప్పుడు వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లేదా వందకోట్ల భూకుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసి విచారణకు ఆదేశాలు ఇస్తే అందులో పాత్రధారులు, సూత్రదారులు ఎవరో బయపటడుతుంది కదా అని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో కాకపోతే కేంద్రంలో ఉన్న సిబిఐకి 100 కోట్ల కుంభకోణ వివరాలను భూ కబ్జాదారుల వివరాలను అవినీతి అక్రమాల ద్వారా సంపాదించిన వారి పేర్లు అందించాలన్నారు. కష్టకాలంలో అండగా నిలబడింది మా ప్రతిపక్షమే అన్నారు.

## ప్రజలకు విశ్వాసం కల్పించేందుకే బిజెపి ప్రజా భరోసా యాత్ర

**- మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ**



తంగళపల్లి, ప్రభాతవార్త : ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు బిజెపి ప్రజా భరోసా యాత్ర చేపట్టిందని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు. తంగళపల్లి మండల కేంద్రం లోని తాడూర్ చౌరస్తాలో ప్రజాగోస-బీజేపీ భరోసా యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్ము రియాల్టర్లకు దోచిపెట్టడానికే రైతుబంధు పథకం అని ధ్వజమెత్తారు. ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని భరోసా కల్పించడం కోసమే యాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు. రైతులను రైతుబంధు పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిలువునా దోపిడీ చేస్తుందని మండపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమాకాంత్, బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సందెవేని రాజు యాదవ్, చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీధర్‌రావు, సంతోష్, కిషన్, వంశీ, నాయకులు పాల్గొన్నారు.

# ఓబులాపూర్‌లో హస్తం చిహ్నం కూల్చివేత

**- నిందితులపై చర్యలకు కాంగ్రెస్ నాయకుల డిమాండ్ - మానేరు బ్రిడ్జిపై ధర్నా, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ చిహ్నం అయిన చేతి గుర్తు స్తూపాన్ని కొందరు గుర్తుతెలియిన దుండగులు ధ్వంసం చేశారు. ఈ దుశ్చర్యను మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ ఓబలాపూర్ గ్రామంలో సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, మానేరు వంతెనపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ చేతి గుర్తు స్తూపాన్ని కూల్చివేసిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో అప్పటి సర్పంచ్ అలువాల సుగుణ-లక్ష్మణ్‌లు 2006లో చేతి గుర్తు చిహ్నాన్ని నిర్మించగా అప్పటి దుద్దిల్లా శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. అటువంటి చేతి గుర్తు చిహ్నాన్ని సోమవారం రోజున సాయంత్రం ఓ పార్టీకి చెందిన నాయకులు దురుద్దేశ్యంతో అల్లర్లు సృష్టించానలి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని స్థూపాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసిన దుండగులను, కూల్చివేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వెంటనే చిహ్నాన్ని పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా



ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధుకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చుక్క శేఖర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కటకం రాజశేఖర్, కొత్త రవి, ఆసరి బాలరాజు, మహిపాల్, భూపాల్‌రెడ్డి, ఆరెపల్లి బాలు, పయ్యావుల శ్రీకాంత్, గుగ్గిళ్ల భరత్, అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి 100 కోట్లు ఇవ్వాలని జగిత్యాల సభలో సీఎంని నిలదీయాలి

**- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ యేటా వందకోట్లు ఇస్తానని విస్మరించాడని జగిత్యాలలో జరిగే బహిరంగ సభలో సీఎంను నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడ కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిపై హైదరాబాద్‌లో ఎన్నో సమావేశాలు నిర్వహించి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని మంత్రి హరీష్‌రావు ఐదు సంవత్సరాల క్రితం చెప్పిన ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదన్నారు. చందుర్తి-మోత్కురావుపేట రోడ్డు పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. మేడిపల్లి జూనియర్ కాలేజీ వేములవాడ మల్లారం బ్రిడ్జి, ఎగువ మానేరు ప్రాజెక్టు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లాలో ఎన్నో పనులు మొదలు పెట్టలేదన్నారు. హామీలు, ప్రారంభోత్సవాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. జగిత్యాల సభలో కొండగట్టు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సీఎం కేసీఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేలకోట్ల వాగ్దానాలు చేసి మాట తప్పారని మండిపడ్డారు. ఎక్కడ మాట అక్కడే మాట్లాడుకుంటూ కుర్చీ వేసుకుని పనులు చేస్తానని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. 30 జిల్లాలో ధరణి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు జగిత్యాల సీఎం సభకు తరలివచ్చి నిలదీయాలన్నారు. ఎన్నో సమస్యల మీద పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీసిన ముఖ్యమంత్రి దున్నపోతులా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. రైతురుణమాఫీ చేస్తానని జగిత్యాల సభలో సీఎం ప్రకటించాలన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో కేసీఆర్ హరీష్‌రావు ఎన్నో వాగ్దానాలు చేశాడని ఓడిపోవడంతో అన్ని మరిచిపోయారన్నారు. ముంపు గ్రామాల సమస్యలపై నిర్వాసితులు ధర్నా చేస్తే ఊరికి ఒక అధికారిని పంపి ఇప్పటివరకు సమస్యలు పరిష్కరించలేదన్నారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలో ఉన్నటువంటి సమస్యలపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జగిత్యాల సభలో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు తూము మధు, గణేష్,

## దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- ఎంపీపీ పడగల మానస**

**- క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని పద్మగనర్ ఎంపీపీఎస్ పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీపీ పడగల మానస, ఎంఈవో దూస రఘుపతి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస, మండల విద్యాధికారి దూస రఘుపతిలు ప్రభుత్వం తరపున దివ్యాంగులను ఆదుకుంటామని అన్నారు. దివ్యాంగులు అయినంత మాత్రాన మిగతా విద్యార్థులతో మీరేమి తీసిపోరని అన్నారు. అంగవైకల్యం అడ్డుకాదని ప్రతీ ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని, అది వెలికి తీయాలని వారికి తెలిపారు. భవితా సెంటర్ ద్వారా లభిస్తున్నటువంటి ఫిజియో థెరపి క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. అలాగే అర్హులైన వికలాంగ విద్యార్థులకు ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్ అందించడానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. దివ్యాంగ పిల్లలకు అందించాల్సిన సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి అందేలా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఖాజా మోయినోద్దీన్, ఐఆర్పి కళ్యాణి, ఎస్‌ఎంసి చైర్మన్ అమర్, గ్రామ సర్పంచ్ ముడారి పోచయ్య,ఎంపిటిసి సిలివేరి ప్రసూన, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు సహాయం చేకూరుతుందన్నారు. ఈ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గా ప్రసాద్, ఉపసర్పంచ్ నక్క సతీష్ యాదవ్, సింగిల్విండో డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం సొసైటీ అధ్యక్షుడు, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు ఏసిరెడ్డి రాంరెడ్డి, నూనె కిషన్, ఎడ్ల రవి, అంబటి మల్లయ్య, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి స్వంత ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షల ఆర్థిక సహాయం

## -- సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

పేదవారు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఇంత జాగా ఉన్న పేద కుటుంబాలకు సిఎం కేసీఆర్ రూ. 3 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. కొత్తపల్లిలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో పేదవారికి సొంతింటి నిర్మాణం కోసం మూడు లక్షల సహాయం అందించే పథకాన్ని సిఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో సుమారు 3500 ఇండ్లకు ఆర్థిక సహాయం అందిస్తారని పేదలందరికి ప్రయోజనం కలుగుతుందన్నారు. అంతేకాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.



రైతులకు రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ముదిరాజ్‌లకు చేపపిల్లల పంపిణీ, యాదవులకు గొర్రెల పంపిణీ, రజకులకు ధోభీ గాట్లు ఉచిత విద్యుత్, నాయి బ్రహ్మణులకు, ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్, సామాజిక పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజల్లో ఎలాంటి సమస్యలు లేవని ప్రతిపక్ష పార్టీలే రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేస్తున్నాయని, ధరణీ పోర్టల్ లో కూడా కొద్దిపాటి సమస్యలే ఉన్నాయని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతంలోని నామినేటెడ్ పోస్టులన్ని భర్తీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, పలువురు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## -- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మి కుంట పట్టణంలో అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణం లోని మోత్కుల గూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆయన సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో పరితపించిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు రాధా సదానందం, శ్రీపతి నరేష్, గాజుల భాస్కర్, పిట్టల శ్వేత రమేష్, టిఆర్ఎస్ నాయకులు, కోడేటి రామస్వామి, పర్లపల్లి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హస్పటల్స్‌పై అవగాహన

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలినీయం ప్లే స్కూల్ విద్యార్థులు మంగళవారం జమ్మికుంటలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. న్యూ మిలీనియం ప్లే స్కూల్ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు హాస్పటల్‌లో వైద్య సేవలు అలాగే ఓపి, ఐపి లాంటి విషయాలపై అవగాహన కల్పించడం కొరకు పట్టణంలోని ప్రభుత్వ హస్పటల్‌ను సందర్శించినట్లు ఆయన తెలిపారు. న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్‌కి వెళ్ళగా హస్పటల్ సీనియర్ డాక్టర్ అనిత రెడ్డి పిల్లలని ఆహ్వానించి హస్పటల్ మొత్తం చూపిస్తూ ఓపి సేవలు ఇన్ పేషంట్ సేవలు ల్యాబ్ ఫార్మసీ లాంటి వివిధ సేవలపై వారికి అవగాహన కల్పించారు. పిల్లలు అడిగిన సందేహాలను తీరుస్తూ వారికి అన్నారు. పిల్లలకు డాక్టర్ అనిత రెడ్డి చాలా చక్కగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పలు విషయాలు తెలిపారు. శుభ్రత పరిశుభ్రత పై పిల్లలకు చక్కని అవగాహన కార్యక్రమం ఆమె నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్, శారద, మమత, శ్రీకాంత్, శివ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

హస్పటల్ యొక్క సేవలను వివరించినట్లు ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... విద్యార్థులకు విద్య తో పాటు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సర్వసాధారణమని అందులో భాగంగానే హస్పటల్ దానిలో సేవలు అనే అంశాన్ని తీసుకుని మా పాఠశాల విద్యార్థులను జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పట్టణానికి చెందిన ప్రముఖ బార్దాన్ వ్యాపారి మద్ది శేఖర్ ఇటీవల మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మద్ది శేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారి కుమారులైన మద్ది శివప్రసాద్, మద్ది రవి కుమార్ లను ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ... మద్ది శేఖర్ మృతి వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని వారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. వ్యాపారంలో తన కంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకుని కరోనా సమయంలో కూడా రైతులకు నిర్విరామంగా బార్దాన్ అందించిన ఘనత మద్ది శేఖర్ ది అని అన్నారు. వారు చేసిన సేవలు మరువలేనివని వారు భౌతికంగా మన మధ్య లేకున్నా వారి పవిత్ర ఆత్మ ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అదే విధంగా పట్టణంలోని కొత్తపల్లిలో ఇటీవల మృతి చెందిన బుర్ర శోభ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ



కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ మద్ది లావణ్య, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల ఎంపిడివో శైలజ బదిలీ

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కొనసాగుతున్న శైలజ రాణి బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల జడ్‌పి సీఈవో ఆదేశాలు జారీ చేశారు. మల్యాల ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న శైలజపై పలు ఆరోపణలు ఎదుర్కొవడం వల్ల మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ జిల్లా పరిషత్ కి ఫిర్యాదు చేసినందు వల్ల ఈ మేరకు ఎంపిడివోను బదిలీ చేసినట్లు సమాచారం. మండలంలో ఎంపిడివో వ్యవహార శైలిపై పలుమార్లు మండల సమావేశాలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్‌తో పాటు కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఎంపిపి విమల సుదర్శన్ స్పందించి ఈమేరకు మండల సమగ్ర అభివృద్ధికై వివాదాస్పదంగా ఉండాలని ఎంపిడివోను బదిలీ చేయించినట్లు తెలిసింది.

# సిఎం పర్యటిస్తే అక్రమంగా అరెస్టులు చేయడమా

*మల్యాల, ప్రభాత వార్త:*



జగిత్యాల జిల్లాకు పర్యటనకు వస్తున్న సిఎం కేసీఆర్ వస్తే తమను నిర్బంధ అరెస్టులకు గురి చేయడం ఎంత వరకు సమంజసం అని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు. సిఎం పర్యటన ఉంటే తాము అడ్డుకుంటామన్నది సమంజసం కాదని, కొండగట్టు ఘాట్ రోడ్డు ప్రమాదంలో 65 మంది చనిపోతే కనీసం వారిని పరామర్శించడానికి కూడా వీలు చేసుకుని సిఎం జగిత్యాల పర్యటన రాజకీయం చేయడానికి బిజెపిపై దుష్ప్రచారం చేయడంలో వ్యూహవేనని ఆయన అన్నారు. గొడవలు సృష్టించడం తమ అభిమతం కాదని, కావాలని టిఆర్ఎస్ బిజెపిపై లేని పోని దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. తమను ముందస్తు అరెస్టుల వల్ల రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పును అడ్డుకోలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, వెంకటస్వామి, నవీన్ తదితరులు పాల్గన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాంశ్యాం, జమ్మికుంట మండల అధ్యక్షులు రాచపల్లి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, జిల్లా కార్యదర్శి పరపల్లి శ్రీనివాస్, మండల నాయకులు గంగారపు ప్రదీప్, కొలుగూరి రవీందర్, మొలుగూరి రాజేందర్, పుల్యాల సురేష్, రాచపల్లి అజయ్, చంద్రగిరి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*మల్యాల, ప్రభాత వార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మల్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్‌తో పాటు తాటిపల్లి మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య (బుజ్జి), నాయకులు లక్ష్మణ్, ముప్పారపు రవీందర్, శ్రీనివాస్, తిరుపతి, వెంకట స్వామి, చంద్రయ్య, టైటాన్స్ రంజీత్, బుల్లి కిషన్, కట్కూరి మల్లేశం, శనిగరపు తిరుపతి, సంజీవ్, గుడిస రవి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

సిరికొండ,ప్రభాతవార్త:




మండలంలోని ఫోరంబోకు భూముల రైతులు ఎమ్మెల్యే రాథోడ్ బాపరావుని తన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా సిరికొండ మండలంలోని 1304 ఎకరాల్లో 359 మంది రైతులు సాగు చేస్తున్న వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అయితే మంగళవారం రైతులతో కలిసి ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఎన్నో ఏండ్లు నుంచి వ్యవసాయతో జీవనం సాగిస్తున్న రైతులకు పట్టాలు అందించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పట్టాలు అందేలా కృషి చేస్తున్నారు. ఆర్‌డీఓతో సర్వే చేయించి అందేలా చూస్తామన్నారు.అనంతరం కలెక్టర్‌కు వినత పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బాలాజీ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అశోక్, ఉప సర్పంచ్ తోకలు చిన్న రాజన్న, సూర్యకాంత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చడమే బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమేందర్ అన్నారు. బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని తలమడుగు మండల కేంద్రంలోని కొవ్వొత్తులతో అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాడి మహిళలు కూడా అన్నింట్లో సమానంగా ఉండాలని రాజ్యాంగాన్ని రాసి భారతదేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గంలో నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ గంగన్న, దిలీప్, సచిన్, బ్లూ బీమ్ యూత్ సభ్యులు ప్రేమేందర్, శేఖర్, సురేష్, ఆశన్న, అఖిలేష్, సందీప్, రాజు, వంశీ, వినయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సూపర్‌వైజర్‌గా జాదవ్ విజయ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలానికి సూపర్‌వైజర్‌గా జాదవ్ విజయ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా జాదవ్ విజయను సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, మండల అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ జాదవ్ విజయ మాట్లాడుతూ ప్రజలందరికీ సహకరిస్తూ విధులను నిర్వర్తిస్తానన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు, చిన్నారులకు కావాల్సి న సదుపాయాలను ఏర్పాటుచేస్తామాన్నరు. అనంతరం మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కళావతి, లక్ష్మీ, మంజుల, రమణ, సంగీత పాల్గొన్నారు.

## హోంగార్డులు పెన్షన్ పథకాలలో చేరడం ఉత్తమం

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



నిజానికి ఈ హోంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన హోంగార్డు రైజింగ్ డే గా నిర్వహించారు. మంగళవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని హోంగార్డు జిల్లా కార్యాలయంలో ఉదయం హోంగార్డు రైసింగ్ డే ఉత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. మొదటగా హోంగార్డు యూనిట్ ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, హోంగార్డుల జెండాను ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా ఎస్పీ ఈసందర్భంగా మాట్లాడుతూ హోంగార్డు రైసింగ్ డే సందర్భంగా హోంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హోంగార్డులకు పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం ద్వారా పెన్షన్ ఉండదు. కావున ఉద్యోగంలో ఉన్నప్పుడే ప్రభుత్వ, ప్రయివేట్ పెన్షన్ పథకాలలో చేరడం ఉత్తమని హోంగార్డులకు సూచించారు.అనంతరం హోంగార్డు అధికారులు పోలీసు అధికారులు కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ద్వారా ప్రారంభించారు. ర్యాలీ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రారంభమై కలెక్టర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, సమైజాన్‌రావు, పట్టణ సీఐలు కె. పురుషోత్తం, కె.మల్లేష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు వెంకటి, జి. వేణు, బి.శ్రీపాల్, జె గుణవంతరావు, ఎం. వంశీకృష్ణ, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాలని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-డీఎల్‌పీఓ ధర్మారాణి**

నేరడిగొండ, ప్రభాతవార్త:



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని డీఎల్‌పీఓ ధర్మారాణి అన్నారు. మండలంలోని మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డీఎల్‌పీఓ ధర్మారాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలకు అనుకూలంగా పని చేయాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శోభన ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పథకం, ఈకేవైసీ నమోదుపై ప్రచారం

నేరడిగొండ, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ నిధి పథకం లబ్దిదారులు అయిన మండలంలో రైతులు తమ చరవాణిలో ఈకేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బిర్రు భాస్కర్ ప్రచారం నిర్వహించారు. వ్యవసాయాధికారులు మండలంలోని వివిధ గ్రామాల్లో పీఎం కిసాన్ లబ్దిదారులకు ఈకేవైసీ చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే బాధ్యత అందరిదని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, కార్పొరేషన్ అధికారులు బాల శంకర్ కృష్ణ పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
మంచిర్యాల జిల్లా: దండేపల్లి, జైపూర్, భీమారం, వేమనపల్లి, రామక్రిష్ణాపూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, తాండూర్
ఆసిఫాబాద్ జిల్లా: ఆసిఫాబాద్ , సిర్పూర్ (యు), రెబ్బెన, లింగాపూర్
నిర్మల్ జిల్లా: మామడ, కడం, బైంసా, కుంటాల, సోన్
ఆదిలాబాద్ జిల్లా: ఉట్నూర్, బేల, గుడిగూడ, తలమడుగు, మావల, బజార్ హత్నూర్
సంప్రదించాల్సిన చిరునామా
జాగు వెంకటరత్నం
రిజనల్ మేనేజర్, వరంగల్
సెల్ : 8008003364, 7780374921
బ్యూరో ఇంఛార్జి
సెల్ : 8886180180

# రెండవ విడత కంటి వెలుగు పకడ్బందీగా నిర్వహించాలి

**- గ్రామాల్లో పల్లె దవాఖానాలు ప్రారంభించాలి**

**- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

వచ్చే జనవరి 18 నుంచి రెండవ విడత కంటి వెలుగు పకడ్బందీగా నిర్వహించాలి, ప్రతీ గ్రామం, వార్డులవారీగా కంటి పరీక్షా శిభిరాలు ఏర్పాటుచేయాలని కంటి వెలుగు కోసం 200 కోట్ల రూపాయలు మంజూరు, వంద పనిదినాలలో పూర్తిచేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై జిల్లా కలెక్టర్‌లు, అధికారులతో వీడియో సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యకక్రమం నిర్వహించాలని మంత్రి అన్నారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ నుంచి మంత్రి హరీష్‌రావు వైద్యశాఖ కమీషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్,హైదరాబాద్ నుంచి వైద్యశాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేవం నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా



కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అదనపుకలెక్టర్ హేమంత్‌బోర్కడేతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలు తొలగించుటకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారన్నారు. రెండవ విడత కార్యక్రమం 2023 జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించుటకుపకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కంటి వెలుగు శిభిరాలను పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో షెడ్యూల్ తయారు చేయాలని మంత్రి ఆదేవించారు. గతంలో 827 బృందాలు కంటి వెలుగులో పనిచేయగా, ఇప్పుడు 1500కు పెంచినట్లు తెలిపారు.ప్రతీ టీమ్‌లో ఒక డాక్టర్, ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, 2 సిహెచ్‌ఓలు ఉండాలని, వారికి వసతి సౌకర్యం కల్పించాల న్నారు. ఉదయం 9 గంటలకు గ్రామాల్లో, వార్డులలో శిభిరాలు ప్రారంభించా లన్నారు. సామాగ్రిని జిల్లాలకు పంపు తామని, పరీక్షల అనంతరం కళ్లద్దాలు అందజేస్తామని, డిస్టెన్స్ స్పెసిఫిక్ కళ్లద్దాలు నెల రోజుల్లో అందజేస్తామని మంత్రి అన్నారు.జిల్లాలో ఆప్తమా లజిస్టల నియామకాలను త్వరగా పూర్తి చేసి, సరోజిని కంటి ఆసుపత్రి ఎల్‌బి ప్రసాద్ ల్యాబ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 969 మంది డాక్టర్ల నియామకం వారంలో పూర్తవుతుందని తెలిపారు. ఈ శిభిరాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో జనాభాకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అధికారుల సమన్వయంతో షెడ్యూల్ తయారు చేస్తామన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి ధన్‌రాజ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమీషనర్‌లు, పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవిఎం గోదామును ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరుచు గోదామును మంగళవారం జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ల్యాండ్ ఏడిగా రాథోడ్ సుదర్శన్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



సర్వే ల్యాండ్ ఏడిగా రాథోడ్ సుదర్శన్ పదవీ బాద్య తలను మంగళవారం స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీలను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*వాంకిడి,ప్రభాతవార్త :*

వాంకిడి మండలంలో అంబేద్కర్ 65వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జేతావన్ బుద్ధవిహార్‌లో జడ్పీటిసి అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్,గౌతమ బుద్ధుని చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి సామూహిక ప్రజాస్వామ్య వైద్యుడు భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాత నవభారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. సామూహిక బుద్ధవంతనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తాంబర్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యాక్షులు సునిల్‌కుమార్, దుర్గం దుర్గాజీ, సంఘం నాయకులు రోషన్, విఠల్, జయంత్‌కుమార్, దుర్గం శ్యామ్‌నావు, రమాబాయి మహిళా మండలి సభ్యులు, బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*నిర్మల్, ప్రభాతవార్త :*



సమీకృత జిల్లా కార్యాలయాలయాల భవన సముదాయానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనులు నత్తనడకన సాగుతుండడంతో ఇంజనీరింగ్ విభాగం అఇకారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో రోడ్డు పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆర్డీవో స్రవంతిని ఆదేశించారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాలను సందర్శించి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాలనాధికారి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, అటవీశాఖ అధికారి సునీల్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## రెడ్డి మహిళలను కించపరిస్తే ఊరుకునేది లేదు..

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి మల్లారెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి రెడ్డి మహిళలను ఆ గౌరపరిచి విధంగా కిట్టి పార్టీలోకి వెళ్తారని అవహేళన చేయడం ఇంతవరకు సమంజమన్నారు. మల్లారెడ్డిని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం మండల యువజన అధ్యక్షుడు నల్ల పద్మాకర్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శులు నవీన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, ఇంద్ర సేనారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీపాల్, జె గుణవంతరావు, ఎం. వంశీకృష్ణ, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాలని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ వర్ధంతిని మరిచిన అధికారులు, ప్రజాపత్రినిధులు

*లక్ష్మణచాంధ, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని కొందరు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరిచారు. మండలంలోని ప్రధాన కార్యాలయాలలో ఎక్కడా కూడా మంగళవారం వర్ధంతిని నిర్వహించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం బిజీగా ఉండే రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన పరిపాలన అధికారి ముషారఫ్ అలీలు తమ విలువైన సమయం కేటాయించి వర్ధంతిని నిర్వహించగా మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు, పదవులు పొందినవారు కఊడా వర్ధంతిని నిర్వహించకపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. భావితరాలకు ఆదర్శంగా నిలువవల్సిన వారే ఇలా వ్యవహిరంచడం ఏంటని ప్రశ్నించారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*బెజ్జూర్,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలో మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ విగ్రహానికి టీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే భారతదేశంలోని వ్యవస్థలు అన్ని సక్రమంగా నడుస్తున్నాయని, ప్రజలందరికి హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, ఎంపిటిసి పర్వీన్ సుల్తాన జావీద్, ఉప సర్పంచ్ రాజేష్, నాయకులు నరేందర్‌గౌడ్, షౌకత్‌అలీ,దేవాజి, జావీద్ హుస్సేన్, మహేష్, శంకర్,రవి,షకిల్, తిరుపతి,సంజీవ్,పెంటయ్య, రామయ్య,కేశవ్, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరజ్యోతిపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### .. ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**
బెజ్జూర్ మండలంలో మంగళవారం ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా బెజ్జూర్, సోమిని,సలుగుపల్లి,గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. స్టోర్‌రూంలో రికార్డులను పరిశీలించి ప్రతీ రోజు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంట గదిలో శుభ్రతను, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో వంట పదార్థాలు సరిగా లేకపోవడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రతీ విద్యార్థికి మెనూ ప్రకారం భోజనం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి తొలిస్తామని ఉపాద్యాయులను హెచ్చరించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో సంభాషించి విషయాల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించారు. పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో విద్యాప్రమాణాల పెంపుకు ఐటీడీఏ ద్వారా అక్షర జ్యోతి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని, కనీస అభ్యాస సామర్థ్యాలను పెంచేలా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా గణితం, ఆంగ్లం, తెలుగు,హిందీ చదవడం, రాయడం రావాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంతేగాకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, మరుగుదొడ్లు, వసతిగృహం, ప్రహారిగోడ, తాగునీరు మొదలైన వాటికి మరమ్మతులకు ఇంజనీరింగ్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థికి ఘన సత్కారం

**కెరమెరి,ప్రభాతవార్త :**
కెరమెరి మండలానికి చెందిన బాలకవి దవలె వివేక్‌కు ఉసావే కవులు జిల్లా మాధ్యమిక విద్యాధికారి రవీందర్‌కుమార్ ఈ సందర్భంగా వివేక్‌కు శాలువాతో సత్కరించి పుస్తకాలు బహుకరించారు. ప్రస్తుతం వివేక్ సిర్పూర్ యు మొడల్ స్కూల్‌లో చదువుతున్నాడు. ఉట్నూరు సాహితి వేదిక ఆధ్వర్యంలో ముత్యాలహారం ప్రక్రియలో పండుగలు ముత్యాల హారాలు పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కవి.రచయిత ఉపన్యాసకులు రాథోడ్ శ్రావణ్ ద్వారా రచించబడిన ఈ పుస్తకాన్ని ముఖ్య అథిథులుగా వచ్చేసిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి రవీందర్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సాహితీరంగంలో ముత్యాలహారం అనే ప్రక్రియ అనేక మంది కవులకు గొప్ప వరమని కొనియాడారు. ఉసావే అధ్యక్షులు కవనకోకిల బంకట్‌లాల్ జాదవ్ మాట్లాడుతూ హిందీ తెలుగు భాషల్లో రాథోడ్ శ్రావణ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఊట్నూరు బిఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మెస్రం మనోహర్ మాట్లాడుతూ ఉట్నూరు నుండి ఓ సాహితి ప్రకియ వెలువడి సాహితిరంగంలో ఉమ్మడి ఆంద్రప్రదేశ్‌లో ప్రభంజనం సృష్టించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమం జాదవ్ లబిరామ్, గణేష్, శ్రీనివాస్, శ్రావణ్ బంకటలాల్, వెంకటస్వామి, ధర్మా రావు, తదితరులు పాల్గొన్నారు.



## రెండో విడుదల కంటి విడత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసేలా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి విడతను విజయవంతం చేసిన స్ఫూర్తితోనే రెండో విడత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చేయేడాది జనవరి 18న ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వంద రోజుల్లో పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రెండో విడత కార్యక్రమంపై ప్రతీ గ్రామంలో మైకులు, గోడ ప్రతుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి ప్రభాకర్‌రెడ్డి, డీపిఓ రమేష్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ అంజయ్య, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ,కోయవాగు గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతగూడలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగా నిర్మాణంలో కీలక పాత్రదారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరుచేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితమించిన మహానేత, భారతరాజ్యాంగానికి ప్రాణం పోసిన మహామేధావి అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, చింతగూడ, కోయవాగు గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జాడి శివరామ్, ఉపాధ్యక్షులు పూలజలే విలాసన, మాలీ సంఘం గ్రామ అధ్యక్షులు నాందేవ్, వీఆర్ఓ జుమిడి విజయ్, కారోబార్ మహేష్, గ్రామ స్థులు అశోక్, జుమిడి పోచయ్య, దేటి లక్ష్మణ్, జాడి దీపక్, దేటి రమేష్‌బాబు, పెరుగు గణేష్, పెరుగు గౌతం, శ్యామ్‌రావు, సునర్‌కర్ కృష్ణ, ధన్‌రాజ్, భీష్మ, రాయ్య, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ 1104 యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ విద్యుత్ భవనంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రాతీయ కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విలాస్ కుమార్, పి. వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సిహెచ్ రమేష్, అడిషనల్ సెక్రటరి కె.రాజేశం, కాగజ్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మురళీధర్, బి.రమేష్, నాయకులు ఎస్.సురేందర్, ఎస్.ధర్మయ్య, రాజేందర్, 1104 యూనియన్ నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ఓటుహక్కు ఆవశ్యకతను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
ఓటు హక్కు ఆవశ్యకతను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ రాజేశంతో కలిసి ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఓటు నమోదుపై నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ఓటరు పారదర్శకమైన,సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటుహక్కు ప్రధానమైందని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన ఓటు నమోదుకు ఆఖరి తేదీగా నిర్ణయించినందున అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఓ మణెమ్మ, ఆదివాసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కాగజ్‌నగర్‌లో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, బుద్ధ విహార్, జైభీమ్ కాలనీలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డోంగ్రి సునిల్, గొడిసెల ఎల్లేష్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వివి ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుడుక శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు, కీర్తి శ్రీనివాస్, మహబూబ్, దుర్గా ప్రసాద్, సూజర్, సతీష్, రిటైర్డ్ తహసీల్దార్ సుభాష్, లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# షీటీం సేవలపై అవగాహన కల్గి ఉండాలి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

మహిళల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని, షీటీంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండి సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్




ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పరిధిలోని నామనగర్ గ్రామంలో షీటీం సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

జైనూర్,ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని జైనూర్ మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని



పురస్కరించుకుని జైనూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాన్యులకు రాజ్యాంగంలో హక్కులు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, నాయకులు సుద్దాల శ్రీనివాస్, మెస్రం అంబాజీరావు, కాంబ్లె అశోక్, కనక గంగారాం, సయ్యద్ ముబీన్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం బోరుబావి

జైనూర్,ప్రభాతవార్త :

భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో బోరు బావి ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ రాహుల్ తెలిపారు. మంగళవారం మండలంలోని సంభాజీనగర్ శివారులో గల దత్తత్రేయ ఆలయంలో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తత్రేయ ఆలయంలో నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు ఎదురు అవుతున్నట్లు సర్వసభ్య సమావేశంలో జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీంతో జడ్పిచైర్ పర్సన్ స్పందించి నీటి సమస్య పరిష్కరించేందుకు బోరు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం



ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్, జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్, నాయకులు ఆనంద్, పెంటయ్య, అహ్మద్, పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని సాయి చరణ్ మోక్షధామంకు 15వ ఆర్థిక



సంఘం నిధులు రూ. 30లక్షలతో 306 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైచందర్, జూపాక మదన్, గొడిసెల ఎల్లేష్, భట్టుపల్లి ఉప సర్పంచ్ భాస్కర్ల శ్రీనివాస్, మున్సిపల్ డీఈ రమాదేవి, మోక్షధం అధ్యక్షుడు లెక్కల మురళి, మైనార్టీ సదర్ ఇస్రార్, కాంట్రాక్టర్ సయ్యద్ సాదిక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

దహెగాం,ప్రభాతవార్త :

దహెగాం మండలంలోని మొట్లగూడ గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కుంచవెల్లిశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. కళాజాత బృందం ఆటపాటల ద్వారా ప్రజలకు బ్యాంకు సేవల గురించి అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ భీమా యోజన పథకాల గురించి గ్రామస్థులకు తెలిపారు. డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏటీఎం పిన్ నెంబర్ ఎవరికి చెప్పకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కుమార్ రాజ, గ్రామ సర్పంచ్ వెంకటేష్, సీఎస్‌పి ఇర్ఫాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# దహెగాంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

దహెగాం,ప్రభాతవార్త :

దహెగాం మండల కేంద్రంలోని మేయిన్ మార్కెట్‌లో మంగళవారం



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల లక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంభగోని సంతోష్‌గౌడ్, ఎంపిటిసి జయలక్ష్మి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంటలో



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరయోధులు, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత అని ఆశయ సాధనలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతల రాజ్‌కుమార్, పల్లపు రవి, మోత స్వామి, ఇటుకల స్వరూప, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాగూర్, బి. రాజేష్, నిరూప రాణి, రాము, రంజాన్, రవి, శ్రీనివాస్, స్వరూప, లక్ష్మి, సులోచన, శ్రీధర్, భాగ్య, లక్ష్మి, ఎం. లక్ష్మి, సురేఖ, సువర్ణ, రమ, ఉప్పలమ్మ, లత, బుజ్జమ్మ, సదానందం, రాజేష్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

-- అదే విధంగా జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్లూరి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ కమ్యూనిటి హాల్‌లో మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు వంతడపుల సంపత్, కిన్నెర సతీష్, అలువాల సంపత్, మాతంగి లక్ష్మణ్, పారునంది జలపతి, మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది





- కొత్తపల్లి మెడికల్ కాలేజి స్థలాన్ని పరిశీలించిన మంత్రి గంగుల

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర బీసి సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.మంగళవారం కొత్తపల్లి మండల కేంద్రంలోని విత్తన శుద్ధి కర్మగారం సమీపంలో నిర్మించనున్న మెడికల్ కాలేజి స్థలాన్ని మంత్రి గంగుల పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరీ ఆరోగ్యమే లక్ష్యంగా,ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాకు మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కేసిఆర్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.2023-2024 లో విద్యా సంవత్సరం తాత్కలిక భవనాల్లో ప్రారంబిస్తామని వెల్లడించారు.100 సీట్లతో విద్యా బోధన ప్రారంభించి,త్వరలోనే మెడికల్ కాలేజి శాశ్వత భవనాలను నిర్మిస్తామని అన్నారు.కొత్తపల్లిలోని విత్తన శుద్ధి కర్మగారం సమీపంలో 25 ఎకరాల స్థలాన్ని మెడికల్ కాలేజి కోసం కేటాయించమని తెలిపారు.మెడికల్ కాలేజికి కావల్సిన 500 పడకల హాస్పిటల్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉందన్నారు.కరీంనగర్‌లో రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజిలు ఉండగా,ప్రభుత్వ మెడికల్ కాలేజీ జిల్లాకు రాదేమోనని కొందరు అనుమానాలు వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేయడంతో వారి అనుమానాలు పటాపంచలు చేశారని తెలిపారు.జిల్లాలో అందరి సహకారంతో త్వరలోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీ శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఎమ్ఈ రమేష్ రెడ్డి,కలెక్టర్ ఆర్‌వి కర్ణన్,కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు,ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ రత్నామాల, కొత్తపల్లి తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్, మాజి ఎంపిపి వాసల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర బీసి సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని, కరీంనగర్ కోర్టు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రజలంతా ఆర్థిక,సామాజిక సమానత్వం సాధించడం కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.అంబేద్కర్ జీవితం ఎంతోమందికి దిక్సూచి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ,మేడి మహేష్,నాయకులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్

- సమాన స్కోర్ చేసిన రెండు జట్లు

- క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి సత్యనారాయణ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పోలీసులకు, జర్నలిస్టులకు మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఉత్కంఠ భరితంగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి వి. సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జర్నలిస్టులతో క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి సత్యనారాయణ, డిసిపి చంద్రమోహన్ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హఫ్ సెంచరీ పైగా, డిసిపి చంద్రమోహన్ హాఫ్ సెంచరీ పైగా స్కోర్ సాధించారు. మొదట పోలీస్ జట్టు బ్యాటింగ్ చేయగా పోలీస్ జట్టు 4 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేశారు. తర్వాత ప్రెస్ క్లబ్ జట్టు బ్యాటింగ్ చేయగా 7 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేశారు. పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా ఉల్లాసంగా సాగిన మ్యాచ్ లో రెండు జట్లు సరి సమానం స్కోరు సాధించగా రెండు జట్లను విజేతలుగా ప్రకటించారు. విజేతలకు యంసాని చంద్రశేఖర్ రూ. 5116 నగదు బహుమతి అందజేశారు. విజేతలుగా నిలిచిన పోలీస్, ప్రెస్ జట్లకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు డిసిపి చంద్రమోహన్, ప్రెస్ సభ్యుడు నేదురి సమ్మయ్య ఎంపికయ్యారు. బెస్ట్ బౌలర్‌గా జమ్మికుంట సిఐ రామచంద్ర రావు, బెస్ట్ కీపర్లుగా జమ్మికుంట రూరల్ సిఐ సురేష్, జమ్మికుంట ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి ఎంపికయ్యారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, సిపి సత్యనారాయణలు మాట్లాడుతూ.... పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌లో నిర్వహించడం వల్ల పోలీసులకు, జర్నలిస్టులకు మధ్య సత్సంబంధాలు స్నేహభావ పెంపొందుతుందని అన్నారు. మరిన్ని క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, డిసిపి చంద్రమోహన్, ఏసిబి కోట్ల వెంకట రెడ్డి, జమ్మికుంట టౌన్ సిఐ కె. రామచందర్ రావు, జమ్మికుంట రూరల్ సిఐ జె. సురేష్, హుజురాబాద్ సిఐలు శ్రీనివాస్, జనార్ధన్, జమ్మికుంట ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, ఇల్లందకుంట ఎస్ఐ తోట తిరుపతి, వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుంది

- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- అంబేద్కర్‌కు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘన నివాళి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్థంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను నెమరు వేసుకున్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని, అంతేకాకుండా అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని మంత్రి గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ గుర్తు ఉండే విధంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ సమీపంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా అవిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నేటియువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంకటేష్ నేత, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్, పలువురు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

- 6 బంగారు, 3 రజత,5 కాంస్య పథకాలు కైవసం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** హర్యాన రాష్ట్రం గూర్గామ్ లోని ఇన్ఫినిటీ బాడ్మింటన్ హాల్లో ఈనెల 1,2,3,4 తేదిలలో 4 రోజుల పాటు ఒకొనావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 26వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో 22 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 11 మంది క్రీడాకారులు పాల్గొని 14 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే(ఫైట్) సబ్-జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్స్ విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారుల జి.శృతి,ఎస్ చక్రి,వి ప్రేమ్‌కుమార్, కె.సాయిచరణ్, కె.హర్షిత్‌రెడ్డిలు బంగారు పథకాలు సాధించగా,కె.సాయిచరణ్,డి.శ్రీజ,వి.స్నేహర్షితలు రజత పథాకాలు, జె.సాయివిగ్నేష్, ఎస్.సృజన్, వి.బాలాజీ,ఎస్ దేవర్షిలు కాంస్య పథకాలు సాధించినట్లు వివరించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎస్.శ్రీనివాసన్, తెలంగాణ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె.వసంత్‌కుమార్, చీఫ్ ఆఫీసియల్ కె.మొండయ్య, జాతీయ స్థాయి కరాటే మాస్టర్‌లు అనంతుల కాంతారావు, ఎం.విక్రమ్, తిరుమల, నరేష్, రాపర్తి రాము, ఆముద సంతోష్, తదితరులు అభినందించారు.